కర్నూలు । నంద్యాల
వార్త
23 మార్చి , 2024 శనివారం పేజీలు 4

## ప్రసార మాధ్యమాల్లో.. రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి

**: జిల్లా స్థాయి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు - కలెక్టర్ డా.జి సృజన**



**కర్నూలు, మార్చి 22, ప్రభాతవార్త :** సాధారణ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అనుసరించి ప్రసార మాధ్యమాల్లో ప్రచురితమయ్యే, ప్రసారమయ్యే రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలు అనుసరించి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కమిటీ ఎల్రక్టానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి ఇవ్వడంతో పాటు, చెల్లింపు వార్తలను(పెయిడ్ న్యూస్) పర్యవేక్షిస్తుందని, మీడియా ఉల్లంఘనలు కూడా గుర్తించి తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. రిజిస్టర్ కాబడిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలు గానీ వారి తరపున ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు ఎల్రక్టానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలను ప్రసారం చేసెందుకు అనుమతి కోసం నిర్ణీత నమూనాలో 3 రోజులు ముందుగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రిజిస్టర్ కానటువంటి రాజకీయ పార్టీలు, ఇతర వ్యక్తులు వారి ప్రకటన ప్రసారం చేయుటకు 7 రోజులు ముందుగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు అందిన రెండు రోజుల్లోగా జిల్లాస్థాయి ఎంసీఎంసీ కమిటీ అనుమతి మంజూరు చేస్తుందన్నారు. వార్తాపత్రికల్లో పోలింగ్ రోజు, పోలింగ్ కు ముందు రోజు తప్పనిసరిగా ఎంసీఎంసీ నుండి అనుమతి పొంది ప్రకటన ప్రచురించాల్సి ఉంటుందన్నారు. ఎల్రక్టానిక్ మీడియా పరిధిలోకి అన్ని రకాల టెలివిజన్ ఛానళ్లు, కేబుల్ నెట్వర్క్లు, డిజిటల్ డిస్ప్లేలు, మొబైల్ నెట్వర్క్ ల ద్వారా ఎస్ఎంఎస్, వాయిస్ మెసేజ్ లు వస్తాయని, అలాగే సామాజిక మాధ్యమాలైన (సోషల్ మీడియా) ఫేస్బుక్, ట్విట్టర్, యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్, వాట్సాప్, గూగుల్ వెబ్సైట్లు కూడా ఎల్రక్టానిక్ మీడియా పరిధిలోకి వస్తాయని తెలిపారు. అలాగే సినిమా హాళ్లలోనూ, ప్రైవేట్ ఎఫ్ఎం రేడియోలలో,

2లో

## వైసిపి పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన.. సిద్దాపురం సర్పంచ్

**: సిద్దాపురంని అభివృద్ధి చేసి పిల్లల భవిష్యత్ తీర్చిదిద్దడమే లక్ష్యం**
**: టిడిపి అభ్యర్థి మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి**
**: 100 కుటుంబాలు వైసిపి పార్టీని వీడి టిడిపిలో చేరికలు**



2లో



**ఆత్మకూరు మార్చి22,ప్రభాతవార్త:** గ్రామ సర్పంచ్గా గెలచి ప్రజలకు వైసిపి ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి చేయలేక పోవడంతోనే తెలుగుదేశం పార్టీలో చేరికలు కొనసాగించడం జరుగుతుందని శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని సిద్దాపురం గ్రామ సర్పంచ్ పీట్ల వెంకటరమణ తెలిపారు. శుక్రవారం గ్రామంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో 100 కుటుంబాలు వైసిపి పార్టీనీ వీడి తెలుగుదేశం పార్టీలో చేరికలు కొనసాగాయి.ముందుగా టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డిని గ్రామ సర్పంచ్తో పాటు...

# నిశ్శబ్ద రాజకీయానికి.. తెర..!

- నందుల కోటలో ...
- నవశక రాజకీయం..
- అక్క తమ్ముళ్ల సవాల్..
- తగ్గేదేలేదంటున్న సిద్దార్థ...






**నందుల కోటలో నవశక రాజకీయానికి తెర లేచింది. కక్షలు, కార్పణ్యాలు, హత్యలు, ప్రతీకార హత్యలు.. ఇవన్నీ కనుమరుగై దాయాదుల పోరుకు రాజకీయ అరంగేట్రం ఆరంభమైంది. నాటి ప్రత్యర్థులే ఏకం కావాల్సిన పరిస్థితులు నెలకొనగా, ఒకే రాజకీయ వారసత్వం నుంచి వచ్చిన కుటుంబీకులే రాజకీయ ప్రత్యర్థులుగా మారడంతో, క్షణం క్షణం ఉత్కంఠతకు దారి తీసిన రాజకీయాలు ఊహించని మలుపులు తిరుగుతూ చివరికి పార్టీల మధ్య పోరు కాదు, అక్కా తమ్ముళ్ల సవాల్గా కూడా చేరుకునే స్థాయికి నందికొట్కూరు రాజకీయాలు చేరుకున్నాయి. చివరకు ప్రత్యర్థులు ఒకే పార్టీ కిందకు రాగా దాయాదులు నువ్వా నేనా అనే రీతిలో రాజకీయ ప్రత్యర్థులుగా పోటీకి సన్నద్ధమయ్యారు.**

*నందికొట్కూరుటౌన్, ప్రభాతవార్త :*

ఒకప్పుడు నందికొట్కూరు అనగానే బైరెడ్డి రాజశేఖరరెడ్డి గుర్తుకు వచ్చేది. కారణాలేవైనా కాలక్రమేణా నందికొట్కూరు అంటే బైరెడ్డి సిద్దార్థరెడ్డి పేరు గుర్తుకు రావడం అందరికీ తెలిసిన విషయమే. అయితే బైరెడ్డి రాజశేఖరరెడ్డి రాజకీయంగా తల పండిన మేధావి. ఏ సమయంలో ఏ నిర్ణయం తీసుకోవాలనే విషయంలో ధిట్ట. ఆయన కనుసన్నల్లో రాజకీయాలు శాసనంగా మారాయి. అభివృద్ధి కూడా అదే స్థాయిలో జరిగింది. అయితే నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా రాజకీయ వలసలో భాగంగా బైరెడ్డి పాణ్యం నియోజకవర్గానికి వెళ్లారు. అదే విధంగా ఎవరూ ఊహించనివిధంగా తారాజువ్వలా బైరెడ్డి సిద్దార్థరెడ్డి నందికొట్కూరులో రాజకీయ అరంగేట్రం చేసి పునాదులు వేసుకుని రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందాడు. మరోవైపు బైరెడ్డి రాజశేఖరరెడ్డి రాజకీయ ప్రత్యర్థి గౌరు వెంకటరెడ్డి కూడా పాణ్యంకు రాజకీయ వలస వెళ్లడంతో ఆయన స్థానంలో గౌరు బావ మాండ్ర శివానందరెడ్డి నందికొట్కూరు నియోజకవర్గంలో రాజకీయ రంగ ప్రవేశం చేసి నేటికీ తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్నాడు. అయితే గతం గతః అన్నట్లు బైరెడ్డి రాజశేఖరరెడ్డి తన కూతురు బైరెడ్డి శబరిని రాజకీయంగా ఎన్నికల బరిలో రంగంలో దింపేందుకు ముమ్మర ప్రయత్నం చేసి తెలుగుదేశం పార్టీ తరుపున నంద్యాల పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసే విధంగా...,

● వివరాలు 2లో

## వైసీపీని వీడి టీడీపీలో చేరిక..



**గడివేముల, మార్చి22, ప్రభాతవార్త:** మండలంలోని కొర్రపోలూరు గ్రామానికి చెందిన గ్రామ వైసీపీ పార్టీ ముఖ్య నాయకులు హాసన్, నభిరసూల్తో పాటు దాదాపు 50 కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి మండలాధ్యక్షుడు దేశం సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో గౌరు చరితా వెంకటరెడ్డి దంపతుల సమక్షంలో శుక్రవారం టీడీపీలో చేరారు. వీరికి గౌరు దంపతులు టీడీపీ పార్టీ కండువాలు వేసి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలో చేరినవారు హాసన్, నభిరసూల్, షేక్నభిసా, అలిబాషా, మాలిక్బాషా, చిన్నస్వామి, జమ్ములయ్య, వెంకటశివుడు తదితరులు ఉన్నారు. గ్రామ టీడీపీ నాయకులు జయన్న, వెంకటశివుడు, పెద్దస్వామి, చిన్నవెంకటస్వామి పాల్గొన్నారు.

## ప్రలోభాలకు లోను కాకుండా ఓటు వేయండి

**– జేసీ మౌర్య**

**కర్నూలు, మార్చి 22, ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పాణ్యం నియోజకవర్గ ఆర్వో/ జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య పేర్కొన్నారు. గురువారం కల్లూరు మండలంలోని వీకర్స్ కాలనీ, మరియు ఇందిరా గాంధీ కాలనీ లలోని పోలింగ్ స్టేషన్ లను పరిశీలించారు. అనంతరం స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా కల్లూరు మండలం వీకర్స్ కాలనీ లోని జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి ఇందిరాగాంధీ కాలనీ వరకు నిర్వహించిన ఓటర్ల అవగాహన ర్యాలిలో పాణ్యం నియోజకవర్గ ఆర్వో/జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పాల్గొన్నారు. పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో భాగంగా వీకర్స్ కాలనీ, మరియు ఇందిరా గాంధీ కాలనీ లలోని పోలింగ్ స్టేషన్ లను పరిశీలించారు. నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా ప్రశాంత వాతావరణంలో నచ్చినవారికి ఓటు వేసుకోవచ్చని అన్నారు. ఓటు హక్కు కలిగి ప్రతి ఓటరు తమ ఓటును వినియోగించుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో కల్లూరు తహసీల్దార్ ముని వేలు, బూత్ స్థాయి అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# టీడీపీతోనే రాష్ట్ర భవిష్యత్తు..!

**చాగలమర్రి, మార్చి22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర భవిష్యత్తు ఉంటుందని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక చాగలమర్రి పట్టణంలోని 3వ ఎంపిటిసి పరిధిలోని వినాయకనగర్, రచ్చబండ వీధుల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఆమెకు నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అలాగే ఇంటింటికి వెళ్లి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ సూపర్సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రాభివృద్ధి కుంటుపడిందని రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. తెలుగుదేశం పార్టీ సూపర్సిక్స్ పథకాల పై వైకాపా నాయకులు విమర్శలు చేస్తున్నారని టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు నాయుడు ప్రకటించిన ప్రతి పథకం ప్రజల చెంత ఉంటుందన్నారు. జగన్మోహన్రెడ్డి పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఎన్ని నెరవేర్చి చూపించారో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బడుగు, బలహీన వర్గాలకు తెలుగుదేశం పార్టీ హయాంలోనే మంచి జరిగిందని వారికి ఎన్నో సంక్షేమ పథకాలు అందించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఏమి చేసిందని ప్రశ్నిస్తున్న నాయకులు తెలుగుదేశం ప్రభుత్వంలో వారు టీడీపీలో ఉన్నారని అప్పుడు తెలియదా వారికి చంద్రబాబు నాయుడు ప్రజలకు ఏమి చేశారోనని సూటిగా ప్రశ్నించారు. జన్మభూమి కమిటీల పేరుతో టీడీపీ నాయకులకు పథకాలు అందాయని అసలు జన ్మభూమి కమిటీలు ప్రకటించింది వారు టీడీపీలో ఉన్నప్పుడు కాదా అని ప్రశ్నించారు. ప్రజలకు మేలు చేయాలని మంచి సంకల్పంతోనే చంద్రబాబు నాయుడు సూపర్సిక్స్ పథకాలను తీసుకువచ్చారని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ప్రభుత్వంలో అన్ని అమలు చేసి చూపిస్తామన్నారు. ప్రజలు వైసీపీ నాయకుల మసలికన్నీటిని నమ్మవద్దని టీడీపీకి ఓటువేసి గతంలో శోభానాగిరెడ్డి, భూమా నాగిరెడ్డిలను ఆదరించినట్లే మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యేందుకు ప్రతిఒక్కరు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మైనార్టీసెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన ్సర్బాషా, మండల కన్వీనర్ నరసింహారెడ్డి, నాయకులు కొలిమి ఉసేన్వలి, కొలిమి షరీఫ్, సల్ల నాగరాజు, జెట్టి నాగరాజు, ఆవుల ప్రతాప్, గుత్తి నరసింహులు, ఆకుల ఇర్షాద్, అజీమ్, జెట్టి బాలుడు, బ్రహ్మానందరెడ్డి, శేఖర్రెడ్డి, నాగేంద్ర యాదవ్, సూర్యం, బషీర్, నాగూర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కోడుమూరు నియోజకవర్గం.. కోట్లకు అడ్డా..!

- ఉమ్మడి జిల్లాల్లో ప్రాతినిధ్యం ఎప్పటికీ .. ఉంటుంది
- టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు, డోన్ టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్రెడ్డి



**కోడుమూరు, మార్చి 22, ప్రభాతవార్త :** కోడుమూరు నియోజకవర్గం కోట్ల కుటుంబానికి అడ్డా అని జాతీయ టీడీపీ అధ్యక్షులు, డోన్ టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్రెడ్డి అన్నారు. శుక్రవారం కోట్ల హోళగుంద మండలం ఎల్లార్తిలోని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించుకొని తిరిగి కర్నూలుకు వస్తూ కోడుమూరులో కొంత సేపు ఇక్కడ ఉన్న టీడీపీ శ్రేణులతో మాట మంతి చేశారు. ఈ విషయం తెలుసుకొన్న కోడుమూరు సర్పంచ్ భాగ్యరత్న కోట్లకు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కోట్లను కలిసిన విలేఖరులతో మాట్లాడారు. స్థానిక పాతబస్టాండు దగ్గర ప్రయాణికుల సౌకర్యార్థం కోసం సర్పంచ్ ఏర్పాటు చేసిన చలువ పందిళ్లను చూసి అభినందించారు. ఎండ వేడిమి నుంచి ప్రయాణికులకు ఉపసమనం కల్గించిన చలువ పందిళ్లను ఇక్కడ ఉన్న వారు కొంత మంది తొలగించేందుకు ప్రయత్నం చేశారని, ఇలాంటి వాటిని ఎదుర్కొనాల్సి చూస్తే సహించేది లేదన్నారు. వీటిని అడ్డు చెప్పే వారు ఎవరైన ఉంటే వారు తన వద్దకు వస్తే సమాధానం ఇస్తానని చెప్పారు. కోట్ల కుటుంబ రాజకీయ జీవితానికి ఎంతో ముడిపడి ఉన్న కోడుమూరు నియోజకవర్గంకు తమ ప్రాతినిధ్యం ఎప్పటికీ ఉంటుందన్నారు. దేశ రాజకీయాలల్లో ఎంతో కీర్తి ప్రతిష్టలు అందించిన కోడుమూరు ప్రజల రుణాన్ని ఎన్నటికీ మురువలేమని, ఇప్పటికీ, ఎప్పటికీ ఈ నియోజకవర్గ ప్రజలంతా కోట్ల కుటుంబ సభ్యులేనని గుర్తు చేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో కోడుమూరు, డోన్ ప్రాంతాలను ఎన్నటికీ వీడేది లేదని, వీటితో పాటు కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గంలో కూడా తమకు ఉన్న ఉనికిని ఎన్నటికీ దెబ్బతీసుకునే ప్రసక్తే ఉండదని తేల్చి చెప్పారు. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా తాము ప్రాంతాలు మారినా, స్వంత ప్రాంతాలను మరువనని, ఇక్కడి వారంతా తాము వేరు ప్రజలు వేరు అనే బావన ఎప్పటికీ ఉండదని, ఇటు ప్రజలకు, టీడీపీ పార్టీ శ్రేణులకు ఎల్లప్పుడూ అండగా ఉంటున్నానని స్పష్టం చేశారు. ఈయన వెంట కోడుమూరు టీడీపీ శ్రేణులు సి.బి లత, మధుసూదనరెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంధ్రయ్య, ఇ.రామోహన గౌడ్, వీరేష్ పాల్గొన్నారు.

## ఎన్నికల నేపథ్యంలో భారీ భద్రతలు

**- నియమ నిబంధనలపై హెచ్చరికలు : జిల్లా ఎస్పీ**



**నంద్యాల క్రైం, మార్చి 22, ప్రభాతవార్తః** 2024 సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని భారీ భద్రతను నియమించింది. ఎన్నికల కమిషన్ ఇచ్చిన మోడల్ కోడ్ అఫ్ కాండక్ట్ అమలు వున్న నేపథ్యంలో ఎన్నికలు ప్రశాంతవాతావరణంలో జరపడానికి పోలీస్శాఖ ముందస్తు కసరత్తు చేపట్టింది. ఎన్నికలు ముగిసేవరకు అభ్యర్థులు, నాయకులు నియమనిబంధనలతో, శాంతిభద్రతలకు సహకరించాలని జిల్లా ఎస్పీ రఘువీర్రెడ్డి సూచనలు జారీచేశారు. ర్యాలీలు నిర్వహించే పార్టీ అభ్యర్థి స్థానిక పోలీస్ అధికారుల వద్ద సమావేశ స్థలం, సమయం వంటి మీద అవసరమైన అనుతులు తీసుకోవాలని సూచించారు. లౌడ్ స్పీకర్లు ఉపయోగించుటకు ఖచ్చితంగా అనుమతి తీసుకోవాలి. ప్రచార సమయంలో ఉపయోగించే వాహనాలు ఎన్నికల నియమనిబంధనలకు లోబడి ఉపయోగించాలి. ఎన్నికల నిర్వహణలో ఏదైనా సమస్యలుంటే సంబంధిత ఎస్పీ, ఎస్హెచ్ఓ, డిఈఓ, ఆర్వో, ఎస్ఓలకు తెలియజేయాలి. ప్రచారంలో ఉపయోగించే వాహనాలన్నింటికి సంబంధిత అధికారియొక్క ధృవీకరణ పత్రం కనబరచాలి. రోడ్ షోలు ప్రదర్శిస్తే నిబంధనలకు లోబడి ఉండాలి. ఓటర్లకు డబ్బు, మద్యం వంటి ప్రలోభాలు, ఇతర మార్గాల ద్వారా ప్రభావితం చేయరాదని హెచ్చరించారు. పార్టీలకు సంబంధించిన పోస్టర్లు చించడం, తొలగించడం వంటి అఘుత్యాలకు పాల్పడరాదన్నారు. ప్రభుత్వ స్థలాల్లో, ప్రతే ్యక ప్రదేశాల్లో నియమనిబంధనలు ఉల్లంఘించే చేష్టలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రజలందరు నిష్పక్షపాతంగా, నిర్భయంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని దీనికి కావాల్సిన రక్షణ ఏర్పాట్లు పోలీస్శాఖ తరుపున శక్తివంచనలేకుండా అందజేస్తామని ప్రజలు స్వేచ్ఛాగా నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకోవాలని ఎస్పీ కోరారు.

## దైవ సన్నిదిపై అధికారులకు.. ఎందుకు ఇంత కక్ష..?

**: కర్నూలు - గుంటూరు నేషనల్ హైవే అధికారుల ఇష్టారాజ్యం**
**: రెవెన్యూ జిల్లా అధికారుల నిర్లక్ష్యంతో ఆగిన నష్టపరిహారం**
**: ఎస్సార్బిసి కాలనీలో బేరాక మందిరంపై చిన్నచూపు**






**ఆత్మకూరు మార్చి22, ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధానికి కేంద్రం అనుమతులతో జాతీయ రహదారి విస్తరణ పనులను ప్రారంభించింది. ఈ పనులు రెవెన్యూశాఖ అధికారులు నష్టపోయిన బాధితులకు పరిహారం చెల్లించేందుకు ఇది వరకే సర్వేలు కొనసాగించిన విషయం అందరికి తెలసిందే. అయితే దైవ సన్నిదిపై అధికారులకు ఎందుకు ఇంత వివక్షత..!?

● వివరాలు 2లో

## ఇఫ్తారు విందులో యువనేత కోట్ల రాఘవేంద్రరెడ్డి

**ప్యాపిలి మార్చి22 ప్రభాతవార్త:** పవిత్రమైన రంజాన్ మాసంలో ఉపవాసాలు చేస్తున్న ముస్లింలకు ఇఫ్తార్ విందును ఇవ్వడం అనవాయితీ. ప్యాపిలి పట్టణంలోని జామియా మసీదులో శుక్రవారం టిడిపి ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తారు విందును ఇచ్చారు. ఇఫ్తారు విందులో టిడిపి యువనేత కోట్ల రాఘవేంద్రరెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు విందును వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలు ఐక్యతగా పవిత్రమైన రంజాన్ను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. పవిత్రమైన రంజాన్ మాసంలో కఠినమైన ఉపవాసాలు చేస్తున్న ముస్లింలకు విందును ఇవ్వడం సంతోషకరమని తెలిపారు. రంజాన్ పండగను ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్కసాగరం లక్ష్మిరెడ్డి, ఆర్ఇ.నాగరాజు, రామసుబ్బయ్య, గోల్ల రామ్మోహన్, ఖాజా పీరా, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.














# నిశ్శబ్ధ రాజకీయానికి తెర..!

**(మొదటి పేజీ తరువాయి ) :** సఫలీకృతుడు కావడంతో నిశ్శబ్ధ రాజకీయానికి తెర పడింది. ఎప్పుడైతే బైరెడ్డి ప్రత్యక్ష రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనేందుకు నిర్ణయం తీసుకోవడంతో నందికొట్కూరు రాజకీయ ముఖచిత్రం ఒక్కసారిగా మారిపోయింది. గెలుపోటములు అటుంచితే రాజకీయ సమీకరణలను అంచనా వేయలేని స్థాయికి రాజకీయాలు చేరుకున్నాయి. ముఖ్యంగా బైరెడ్డి రాజశేఖరరెడ్డి తన పూర్వ వైభవాన్ని తిరిగి పొందేందుకు తన మద్దతుదారులందరినీ ఏకతాటిపైకి తెచ్చేందుకు శరవేగంగా పావులు కదుపుతున్నారు. మరోవైపు బైరెడ్డి సిద్దార్థరెడ్డి కూడా తన పట్టు సడలకుండా నియోజకవర్గంలో ముమ్మరంగా ప్రచారం చేస్తూ గెలుపు కన్నా మెజారిటీపై దృష్టి పెట్టాలని తన వర్గీయులను ప్రోత్సహిస్తున్నాడు. ఇప్పటి వరకు ఇదే తెలుగుదేశం పార్టీలో ఉన్న నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరరెడ్డి, బైరెడ్డి శబరి, తెలుగుదేశం పార్టీ ఎంఎల్ఏ అభ్యర్థి గిత్తా జయసూర్యలు కలిసి ఉమ్మడిగా ఎన్నికల ప్రచారం నిర్వహించలేదు. దీనిపై కూడా ప్రజలు చర్చించుకోవడం జరుగుతుంది. అయితే ఇప్పటికే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఆత్మకూరు నియోజకవర్గంలో బైరెడ్డి శబరిని గెలిపించాలని ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ముఖ్యంగా నందికొట్కూరు నియోజకవర్గంలో తన సొంత మండలం పగిడ్యాల మండలంలోని నెహ్రూనగర్, ముచ్చుమర్రి గ్రామాలపై బైరెడ్డి రాజశేఖరరెడ్డి ప్రస్తుతం ప్రధానంగా దృష్టి సారించారు. మరోవైపు మాండ్ర శివానందరెడ్డి కూడా ఇప్పటికే చాలా చోట్ల టీడీపీలో చేరికలకు తలుపులు తెరిచి పార్టీ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తున్నాడు. ఇదిలా ఉండగా వైకాపా ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ అందరూ అనుకున్నట్లుగా తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకుంటాడని ప్రచారం జరిగినా, ఆయన నోటిఫికేషన్ వచ్చిన రెండు మూడు రోజులకే కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి అధ్యక్షురాలు వైయస్.షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుని సస్పెన్స్‌కు తెర దించాడు. దీంతో రాజకీయ సమీకరణలు, బలాబలాలపై ఏమైనా ప్రభావం పడే అవకాశం ఏమేరకు ఉంటుందో అనే విషయంపై కూడా స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ప్రస్తుత రాజకీయాల్లో నియోజకవర్గ నాయకుల, కార్యకర్తల, ప్రజల పరిస్థితి కత్తిమీద సాములా మారింది. ఎన్నో సంవత్సరాల తరువాత మొదటిసారిగా బైరెడ్డి రాజశేఖరరెడ్డి తన రాజకీయ వారసురాలుగా తెలుగుదేశం పార్టీ తరుపున బైరెడ్డి శబరిని ప్రత్యక్ష రాజకీయాల్లోకి దించడం, అదే పార్టీలో ఎంపీ టికెట్ ఆశించిన మాండ్ర శివానందరెడ్డి ఉండడం, అధికార పార్టీలో బైరెడ్డి సిద్దార్థరెడ్డి మద్దతుదారులు బరిలో ఉండడంతో రాజకీయ పీఠముడి పడింది. ఎందుకంటే ఇప్పటికీ బైరెడ్డి రాజశేఖరరెడ్డి నియోజకవర్గంలో సమీకరణలు చేసే సత్తా ఉన్నా, అధికార పార్టీలో ఉన్న సిద్దార్థరెడ్డి కూడా తగ్గేదేలేదు అన్నట్లుగా ఉండడంతో, చివరకు ఇద్దరిలో ఎవరికి మద్దతు తెలుపాలనే విషయంలో నాయకులు, కార్యకర్తలు మల్లగుల్లాలు పడుతున్నారు. మరోవైపు జనాల మధ్య జరుగుతున్న ఒక చర్చ కీలకంగా మారింది. అదేమంటే క్రాస్ ఓటింగ్‌పై కూడా చర్చ జరుగుతుంది. ప్రతి ఎన్నికల్లో ఇలాంటి పుకార్లు సహజమే. అయితే ఇప్పుడే ఆ విషయంపై ఒక నిర్ణయానికి రాలేని పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా ఎన్నికలు రెండు నెలల సుదీర్ఘ కాలం ఉండడం కూడా ఈ సమీకరణకు బలం చేకూరుతుంది. అంతకంటే ముఖ్యంగా బైరెడ్డి రాజశేఖరరెడ్డి, శివానందరెడ్డిలు కలిసి తమ అభ్యర్థులకు ఉమ్మడిగా ఓటు వేయాలని ప్రచారం చేస్తేగానీ ప్రజల్లో నెలకొన్న అపోహలు తొలగిపోయేలా లేవు.

## ప్రసార మాధ్యమాల్లో.. రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి

**(మొదటి పేజీ తరువాయి ) :** ఎలక్ట్రానిక్ పత్రికలలోను, ప్రసారమయ్యే, ప్రచురితమయ్యే రాజకీయ ప్రచార ప్రకటనలు కూడా తప్పనిసరిగా ముందస్తు ధృవీకరణ పొందాల్సి ఉంటుందన్నారు. అనుమతి పొందిన ఆర్డర్ నంబర్ను సంబంధిత ప్రకటనపై సూచించాల్సి ఉంటుందన్నారు.. ఈ విషయాన్ని అన్ని ప్రసార మాధ్యమాలు గమనించాలని సూచించారు. ఎంసీఎంసీ అనుమతి లేకుండా చేసే ప్రసారాలు, ప్రకటనలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలుగా పరిగణించి, భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు..

## వైసిపి పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన.. సిద్దాపురం సర్పంచ్

**(మొదటి పేజీ తరువాయి ) :** మహిళలు, ప్రజలు కలసి శ్రీరామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భారీ ఎత్తున్న ర్యాలీగా తరలి వెళ్లారు. అనంతరం గ్రామ సర్పంచ్ ఇంటి దగ్గర మహిళలకు పార్టీ నాయకులు కండువ వేసి సాదరణంగా ఆహ్వానించారు. పీట్ల దరగయ్య, పీట్ల బుజ్జి, సంజీవరావు, రమేష్, ప్రభాకర్, వాలంటరీ దరగయ్యతో సహా పలువురు పార్టీలో చేరారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో టిడిపి అభ్యర్థి బుడ్డా మాట్లాడుతూ బ్రిటిష్ పరిపాలనలో సిద్దాపురంను నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. వారి అభివృద్ది కోసం దివంగత మాజీ మంత్రి బుడ్డా వెంగళరెడ్డి చొరవతో సిద్దాపురం చెరువును పూర్తి చేసి నేడు మూడు కారులు పంటలు సాగు చేసుకునే విదంగా తెలుగుదేశం పార్టీ అభివృద్ది చేసిన ఘనత బుడ్డా కుటుంబానికే దక్కిందని వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే సిద్దాపురం గ్రామాని అభివృద్ది చేస్తూ చదువుకున్న విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దడమే తమ ఆశయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త బన్నూరు రామలింగారెడ్డి, యువ నాయకులు యుగందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి, వెంకటాపురం గ్రామ యువ నాయకులు రాజేంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షులు జట్టి.వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, తెలుగు యువత విభాగం సీనియర్ నాయకులు సతీష్‌బాబు, మల్లికార్జునరెడ్డి, శివారెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు శ్రీకాంత్‌గౌడ్, శ్రీశైలం నియోజకవర్గం బిసి నాయకులు ఇరగదిండ్ల మురళి, మహిళలు సరోజ, లక్ష్మీదేవి, సరస్వతి, పీట్ల రమణమ్మ, గ్రామ నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## దైవ సన్నిదిపై అధికారులకు ఎందుకు ఇంత కక్ష..?

**(మొదటి పేజీ తరువాయి ) :** కర్నూలు – గుంటూరు నేషనల్ హైవే అధికారుల ఇష్టారాజ్యంగా పనులను చేపడుతున్నారు. రెవెన్యూశాఖ అధికారుల రికార్డులలో నష్టపరిహారం చెల్లింపు కోసం కేంద్ర అనుమతులు వచ్చాయి. అధికారుల నిర్లక్ష్యమా లేక మేము ఏమి చేసిన చెల్తుతుందనే బావనతో ప్రార్థన మందిరంకు రావాల్సిన నష్టపరిహారంను నిలిపివేసిన అధికారం ఎవరికి ఉందో తెలియాల్సి ఉంది. ఆత్మకూరు మండల పరిధిలోని ఎస్సార్‌బిసి కాలనీ సమీపంలో బేరాక ప్రార్థన మందిరంపై అధికారులు చిన్నచూపు చూస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని దైవ సన్నిదికి వెళ్లే ప్రార్థన పరులు వాపోతున్నారు. ఒకవైపు జాతీయ నేషనల్ హైవే 340సి రహదారి పనులు ప్రారంభంమై కొనసాగుతున్నప్పటికి నష్టపోయిన బాధితులకు పరిహారం చెల్లింపు చేయడంలో నిర్లక్ష్య దోరణి వీడనాడడం లేదు. బేరాక ప్రార్థన మందిరం నేషనల్ హైవేలో కొంత స్థలం రెవెన్యూ అధికారులు గుర్తించారు. ప్రార్థన సంఘం పెద్దలకు ఎలాంటి నష్టపరిహారం చెల్లింపు చేయకుండా నేషనల్ హైవే అథారిటి అధికారుల నిర్ల క్ష్యమా లేక రెవెన్యూశాఖ అధికారుల నిర్లక్ష్యమా అని తెలియాల్సి ఉంది. ఏదిఏమైన్నప్పటికి అధ్యాత్మిక దైవ భక్తితో ఉపవాస ప్రార్థనాలు చేసుకుంటున్న సమయంలో ప్రార్థన మందిరంలో ఉన్న సంఘ పెద్దలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా జేసిబి సహాయంతో ప్రార్థన మందిరం ముందు బాగాని అడ్డగోలుగా అధికారుల అండదండలతో పట్టగొట్టడం బాధకరం. ఈ బేరాక ప్రార్థన మందిరానికి రూ.22క్షలకు పైగా నష్టపరిహారం వస్తుందని రెవెన్యూశాఖ అధికారులు సర్వేలో గుర్తించిన్నట్లు సమాచారం. ప్రార్థన మందిరం విషయంలో ప్రార్థన భక్తి పరులు అధికారుల చుట్టు నష్టపరిహారం చెల్లించాలని తిరిగిన కనీకరం చూపలేదు. నేషనల్ హైవే రహదారి పనులో జరిగిన అవినీతి అక్రమాలను వదిలివేసి కేవలం ప్రార్థన మందిరంకు రావాల్సిన అడ్డుపడుతున్న అధికారులకు కన్నువిప్పు కావాలని పలువురు ప్రార్థన పలురు ఆ దేవుని వేడుకుంటున్నారు. ఎలాంటి నష్టపరిహారం చెల్లించలేదు. రెవెన్యూ రికార్డులలో నష్టపరిహారం చెల్లించాలని అధికారులను వేడుకుంటున్నప్పటికి కనికరం చూపడం లేదు. జాలి, దయ లేని కరుణ మయుడు రక్షణకు అడుగడుగున అడ్డంకులు వస్తున్నప్పటికి న్యాయ విచారణ లేకుండానే అధికారుల కనుసైగలో బేరాక ప్రార్థన మందిరం నష్టపరిహారం చెల్లింపులో ఏ అధికారి దగ్గర ఆగిందో ఆదేవుడే కరుణ చూపించాలని పలువురు ప్రార్థన పలురు జిల్లా రెవెన్యూ, ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు.

## విధులను పక్కనపెట్టి కుర్చీకి మరమ్మత్తులు చేస్తున్న పోస్టల్ అధికారి

**– ఇబ్బందుల్లో వినియోగదారులు**



**బేతంచెర్ల, మార్చి 22, ప్రభాతవార్త:** కాలనుగుణంగా వచ్చిన మార్పులతో తపాలాశాఖ కొన ఊపిరితో తొక్కిసలాడుతుండగా అధికారులు మరింత దిగజార్చే ందుకు వినియోగదారులకు సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తు బేతంచెర్ల పోస్టాఫీసులో ఓ అదికారి విధులను పక్కనపెట్టి కుర్చున్న కుర్చీకి మరమ్మతు_లు చేస్తుండడం శుక్రవారం కనిపించింది. పారిశ్రామిక కేంద్రమైన బేతంచెర్లలో పలువురు పోస్టల్ సేవలను అధికంగా వినియోగించుకుంటారు. నిత్యం ఆర్డీల కోసం, స్పీడ్ పోస్టుల కోసం ఇతర ఆర్థిక లావాదేవిల కోసం నిత్యం వినియోగదారులు వస్తుంటారు. అయితే అధికారులు కనీస వసతులు లేకపోవడమో మరి ఏకారణం చేతో తెలియదు గానీ విధులకు హాజరయిన ఓ అధికారి తాను కూర్చునే కుర్చీ సక్రమంగా లేకపోవడంతో మరమ్మత్తులు చేసుకునేందుకు పూనుకున్నారు. అధికారి మరమ్మత్తులు చేసుకుంటూ కాలయాపన చేస్తుండడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇప్పటికే తపాలా సేవలపై పలువురు వినియోగదారులు విముఖత చూపుతున్న నేపధ్యంలో ఇలాంటి ఘటనలు పోస్టల్ వ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని మరింత దిగజార్చేవిధంగా ఉన్నాయని పలువురు వినియోగదారులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వినియోగదారులు సేవలు అందించే సమయాన్ని వారికోసమే వినియోగించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## సెపక్‌తక్రా చాంఫియన్‌షిఫ్‌లో కర్నూలు జట్టుకు కాంస్య పతకం



**కర్నూలు న్యూసిటి, మార్చి 22, ప్రభాతవార్త:** ఆల్ ఇండియా ఇంటర్ యూని వర్శిటి పురుషుల సెపక్‌తక్రా ఛాంపియన్‌లో రాయలసీమ యూనివర్శిటి కర్నూలు జట్టు కాంస్య పతకం సాదించింది. రాయలసీమ విశ్వవిద్యాలయం కర్నూలు అధ్వర్యంలో 17 నుండి 20 వరకు ఆధోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగింది. ఈఛాంపియన్‌షిఫ్‌లో రాయలసీమ యూనివర్శిటి కర్నూలు రేగు ఈవెంట్‌లో కాంస్య పతకం సాదించారు. యూనివర్శిటి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ బి సుధీర్ ప్రేమ్‌కుమార్ జట్టు సభ్యులను వారి అద్భుతమైన ప్రదర్శనను అభినందించారు. రెక్టార్ ప్రొఫెసర్ ఎస్‌టికె నాయక్, రిజిస్ట్రార్ డా.ఎన్ అంకన్న బృందం సభ్యులను అభినందించారు.

## కొనసాగుతున్న నామినేషన్ల ప్రక్రియ




**ఆదోనిలీగల్, మార్చి22, ప్రభాతవార్త;** ఆదోని బార్ అసోసియేషన్ ఎన్నికల నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. శుక్రవారం మొదటిరోజు ఆరు మంది నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో ప్రెసిడెంట్ పదవి కోసం ప్రస్తుత అధ్యక్షురాలు అనితాభాయి, సుందర్‌సింగ్ నామినేషన్లు వేయగా, వైస్ ప్రెసిడెంట్‌పదవికి జనార్దన్, జనరల్ సెక్రటరీ పదవి కోసం సురేష్‌కుమార్, జాయింట్ సెక్రటరీ కోసం ఎస్.వి.మల్లికార్జున, కోశాధికారి పదవికి ఏఎండీ లతీఫ్‌అహ్మద్‌లు నామినేషన్లు దాఖలు చేశారని ఎన్నికల అధికారి, సీనియర్ న్యాయవాదులు శ్రీరాములు, రామలింగ తెలిపారు.

## వైసీపీ పాలనకు చరమగీతం పాడాలి



**కొత్తపల్లి, మార్చి22, ప్రభాతవార్త :** వైసీపీ పాలనకు చమరగీతం పాడాలని నందికొట్కూర్ మాజి ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆయన శక్రవారం మండలకేంద్రం కొత్తపల్లి లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన 100 కుటుంబాలను కండువాలు వేసి టిడిపి లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనకు చమరగీతం పాడాలని త్వరలోనే రాష్ట్రంలో రౌడిపాలనకు విముక్తి కలుగుతందని అన్నారు. ప్రజా సమస్యలపై అవగాహన ఉండి రాజకీయ కుటుంబం నుంచి నంద్యాల పార్లమెంట్ టిడిపి అభ్యర్థిగా పోటీ చెయనున్న బైరెడ్డి శబరి గెలుపు కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. గత ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో రాక్షసపాలన సాగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రజలు తాగు, సాగు నీటికోసం ఇబ్బందులు పడుతున్నారన్నారు. నంద్యాల పార్లమెంట్ వైసీపీ అభ్యర్థి రైతులను నకిలీ విత్తనాల పేరుతో నట్టెట ముంచారన్నారు. రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు, సర్పంచిల ఆత్మహత్యలు పెరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజి మండలాధ్యక్షులు వెంకటేశ్వర్లు యాదవ్, మాజి సర ్పంచి శ్రీనాథ్ రెడ్డి, బిజెపి రాష్ట్రనాయకులు మల్లెల రామకృష్ణరెడ్డి, మండల అధ్యక్షులు శంకర్ గౌడ్, మాజి మండల అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి ,సింగిల్ విండో మాజి చైర్మన్ రామచంద్రరెడ్డి, టిడిపి నాయకులు శివారెడ్డి, రామకృష్ణరెడ్డి, నాగశేషన్నయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సెకండరీ హెల్త్ కాంట్రాక్టు ఉద్యోగుల జీతాలు వెంటనే చెల్లించాలి



**ఆళ్లగడ్డ, మార్చి 22, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ డైరెక్టరు అఫ్ సెకండరీ హెల్త్ సర్వీసులో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులందరికి ఉమ్మడి కర్నూలు జిలా ్లలో నాలుగు నెలల నుండి జీతాలు అందలేదని వెంటనే వారి జీతాలు విడుదల చేయాలని ఏపీ నాన్ గజిటెడ్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సహాధ్యక్షులు వి దస్తగిరి రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 12 జిల్లాల్లో పనిచేస్తున్న సెకండరీ హెల్త్ కాంట్రాక్టు ఉద్యోగులందరికి జీతాలు అందాయని ఉమ్మడి కర్నూలు జిల్లాలో పనిచేస్తున్న వారికి మాత్రం ఇంత వరకు జీతాలు అందలేదన్నారు. ఇది డిసిహెచ్ అఫీసులోపమా, డిస్ట్రిక్ ట్రెజరీవారు చేసినా తప్పా అని తెలియడం లేదు. వారి చేసిన తప్పుల వల్ల ఉద్యోగులు చాల ఇబ్బందులు పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని రాష్ట్ర ఏపిఎన్‌జిజిఓస్ సంఘం దృష్టికి రాష్ట్ర ఏపీవివిపి సంఘం దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందన్నారు. వారు కూడ కమిషనరు దృష్టికి, ఫైనాన్స్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కానీ సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని వారన్నారు. ఇప్పటికైనా కర్నూలు డిసిహెచ్ఎస్, రాష్ట్ర కమిషనరు ఈవిషయంపై స్పందించి వెంటనే ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉన్న డైరెక్టరు అఫ్ సెకండరీ హెల్త్ సర్వీసులో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులందరికి జీతాలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉమ్మడి కర్నూలు జిల్లాలో డైరెక్టరీ అఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్ నందు పనిచేస్తున్న ఉద్యోగులందరు కూడ హాస్పటల్ సర్వీసెస్ నిలిపివేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

## మండలంలో రెండవరోజు కవాతు కొనసాగించిన బిఎస్ఎఫ్ బలగాలు



**బేతంచెర్ల, మార్చి 22, ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా స్వేచ్చాగా ఓటును వినియోగించుకునేలా వాతావరణాన్ని కల్పించేందుకు ఎన్నికల సంఘం చేపట్టిన శాంతిభద్రతల చర్యల్లో భాగంగా సిఐ ప్రియతం రెడ్డి, ఎస్ఐ శివశంకర్ నాయక్‌ల అధ్వర్యంలో మండలంలోని బుగ్గానిపల్లె, సిమెంటునగర్ గ్రామాల్లో బిఎస్ఎఫ్ బలగాలు కవాతులు నిర్వహించారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినా కఠిన చర ్యలుంటాయన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎన్నికల కోడ్ ఉన్నసమయంలో కేసునమోదు అయితే జీవితాంతం ఎన్నికల సమయంలో పోలీస్‌స్టేషన్‌కు హాజరవాల్సి ఉంటుందని ప్రతిఒక్కరు గుర్తించాలని ఆయన కోరారు.

## నీట్ పిజి-2024 పరీక్ష జూన్ 23కు మార్పు

**నంద్యాల విద్య, మార్చి 22, ప్రభాతవార్త:** దేశస్థాయిలో నీట్ పిజి-2024 ఎంట్రెన్స్ పరీక్షలను జూన్ 23వ తేదికి మార్పు చేస్తు మెడికల్ ఎడ్యుకేషన్ బోర్డు తీర్మాణం చేసి ఉత్తర్వులు జారీచేసినట్లు నేషల్ మెడికల్ కమిషన్ డిప్యూటి సెక్రెటరీ అజుయేందర్‌సింగ్ ఉత్తర్వులు జారీచేశారు. దేశవ్యాప్తంగా మెడికల్ కళాశాలల్లో పిజి కోర్సుల్లో ప్రవేశం కోసం నీట్ పరీక్షను షెడ్యూల్ ప్రకారం జూలై 7న నిర్వహించాల్సి ఉండగా ఆ పరీక్షను ముందుగా జూన్ 23వ తేదికి ప్రిఫోల్ చేస్తున్నట్లు ప్రకటించారు. పిజి ప్రవేశపరీక్ష జూన్ 23న నిర్వహించగా ఫలితాలు జూలై 15న ప్రకటిస్తా_మని పేర్కొన్నారు. ఫలితాల అనంతరం విజయం సాధించిన అభ్యర్థులకు కౌన్సిలింగ్ ఆగస్టు 5 నుంచి అక్టోబరు 15 వరకు వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తామన్నారు. సెప్టెంబరు 16 నుంచి విద్యార్థులకు అకాడమిక్ ఇయర్ ప్రారంభం అవుతుందని చేరదలిచిన విద్యార్థులు అక్టోబరు 21 లోపల కళాశాలల్లో చేరాలని లేనిపక్షంలో వారి ఎంపిక రద్దువుతుందని పేర్కొన్నారు.

## ఉపవాస ప్రార్ధనలను అల్లా ఆలకిస్తాడు

**– భక్తి శ్రద్దలతో చేసే పనికి సార్థకత చేకూరుతుంది**

**కర్నూలు విద్య, మార్చి 22, ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్ మాసంలో కంఠోర ఉపవాస ప్రార్థనలను అల్లా ఆలకిస్తాడని భక్తిశ్రద్దలతో పనులకు సార్థకత చేకూరుతుందని కుటుంబ జీవనం ఉపవాసం దానం ఆరాధనపై రంజాన్ మాసం కేంద్రీకృతమై ఉంటుందని విశ్రాంత జిల్లా ఎస్పీ ఇంజేటి వెంకటేష్ చెప్పారు. శుక్రవారం కర్నూలు నగరంలోని 48వ వార్డు రోజా వీధిలో ఉపవాసం ఉన్న నిరుపేద ముస్లిం మహిళలకు విశాఖపట్నం ఆర్డీఓ హుస్సేన్‌సాహేబ్ రెండవ కుమార్తె హమీద బాష దంపతులు ఏర్పాటు చేసిన నిత్యావసర సరుకులను ఆయన పంపిణి చేశారు. ఈసందర్భంగా విశ్రాంత జిల్లా ఎస్పీ ఇంజేటి వెంకటేష్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఆర్డీఓ హుస్సేన్ సాహెబ్ కుటుంబ సభ్యులు ఎక్కడా ఉన్నా రోజా వీధి ప్రజలను మరువకుండా పదేళ్ళకు పైగా నిత్యావసర సరుకులను ఇస్తు ఉన్నారని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ మహిళా ఐక్యవేదిక నగర అధ్యక్షురాలు మీసాల సుమలత అధ్వర్యంలో జరిగింది.



## మతోన్మాద వ్యతిరేక పోరాటమే భగత్‌సింగ్‌కు నిజమైన నివాళి



**నంద్యాల టౌన్, మార్చి 22, ప్రభాతవార్త:** మతోన్మాద వ్యతిరేక పోరాటమే భగత్‌సింగ్‌కు నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని పిడిఎస్‌యు నాయకులు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో పిడిఎస్‌యు అధ్వర్యంలో భగత్‌సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. కార్యక్రమానికి పిడిఎస్‌యు నంద్యాల జిల్లా కార్యదర్శి రాంబాబు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా విచ్చేసిన పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె భాస్కర్ మాట్లాడుతూ భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవుల 93వ వర్ధంతి సందర్భంగా దేశంలో జరుగుతున్న మత విద్వేష, ఉన్మాద దాడులకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. వలస పాలకుల దోపిడి పీడనలకు వ్యతిరేకంగా పోరాడుతూ భారతీయ సమాజానికి ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదం ఇచ్చిన బ్రిటిష్ సామ్రాజ్యవాదుల గుండెల్లో నిద్రపోయి 23 సంవత ్సరాల ప్రాంతంలోనే ఉరికొయ్యపై ఊయలలూగి చెరసాలలను హేళన చేసి అమరత్వం పొందిన వీరులు భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవులు నేటి తరానికి స్ఫూర్తికావాలన్నారు. నేడు దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం మతతత్వం విధానమేనని దేశంలో మతవిద్వేశాలను పెంచి పోషిస్తు ప్రశ్నించేవారిపై ఉక్కుపాదం మోపుతూ ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తునే తిరిగి భగత్‌సింగ్‌కు నిజమైన వారసులం మేమే అంటూ ముందువరసకు వస్తున్న అభివృద్ధినిరోధకుల మతతత్వ శక్తుల పన్నాగాలను తిప్పికొట్టెందుకు నేటి విద్యార్థి యువతరం ముందుకు రావాలన్నారు. యువతరం పెద్ద సంఖ్యలో కదలివచ్చి ఈప్రభుత్వానికి బుద్ధిచెప్పాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు చంద్ర, సతీష్, శివ, సూర్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల్లో 2,688 మంది విద్యార్థులు గైర్హాజరు

**నంద్యాల విద్య, మార్చి 22, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబడుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో శుక్రవారం మ్యాథమేటిక్స్ పరీక్ష ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి కె సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈరోజుతో తెలుగు, హింది, ఇంగ్లీషు,లెక్కల పరీక్షలు పూర్తి అయ్యాయి. జిల్లాలోని 134 పరీక్షా కేంద్రాల్లో 28,599 మంది విద్యార్థులు పరీక్షలకు ధరఖాస్తు చేసుకోగా, 25,911 విద్యార్థులు హాజరయ్యారు. 2,688 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా 59 పరీక్షా కేంద్రాలను ఫ్లయింగ్‌స్క్వాడ్ టీమ్‌లతో పాటు రాష్ట్ర పరీక్షల అబ్జర్వర్ ఆర్ఎస్ గంగాభవానీ అకస్మిక తనిఖీలు చేపట్టారు. కర్నూలు జిల్లాలో 903 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారు. ఉమ్మడి జిల్లాలో ఎటువంటి మాల్‌ప్రాక్టిస్ కేసులు నమోదు కాలేదు. ఇకమిగిలిన సైన్స్, సోషల్ పరీక్షల్లో కూడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

## 34వ వార్డులో టిడిపి నుండి వైసీపీ సొంతగూటికి చేరిక



**నంద్యాల క్రైం, మార్చి 22, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణం 34వ వార్డు వెంకటాచలం కాలనీ నుండి మాజీ కౌన్సిలర్ జాకీర్ ఉశేన్ అధ్వర్యంలో మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి సమక్షంలో ఆ యువత టిడిపి నుండి వైసీపీ సొంతగూటికి చేరడం జరిగింది. వీరందరికి పార్టీ కండువాలు కప్పి సాదారంగా స్వాగతం పలికారు. ఈనెల 28న నంద్యాల పట్టణంలో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్న మేమంతా సిద్దం సభను విజయవంతం చేయాలని సూచించారు. ఈసందర్భంగా మాజీ మంత్రి శిల్పా మాట్లాడుతూ నాడు వీరంతా వైసీపీలో ఉన్నా యువకులు నేడు తిరిగి తమ గూటికే చేరడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ అభివృద్ధికి ఆకర్శితులైన వీరంతా పార్టీ బలోపేతానికి నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి విజయానికి కృషిచేయాలన్నారు. యువతే జగన్‌మోహన్‌రెడ్డి స్టార్ కా ్యంపెయినర్ అని కితాబిచ్చారు. పార్టీలో చేరిన వారు శేఖర్, నరసింహులు, చింటూ, రఫీ, శివ, శ్రీనాథ్, వంశీ మిత్రబృందం కుటుంబ సభ్యులు.

## లాసెట్ నోటిఫికేషన్ విడుదల



**నంద్యాల విద్య, మార్చి 22, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లోని న్యాయ కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే లాసెట్ నోటిఫికేషన్‌ను ఆచార ్య నాగార్జున యూనివర్శిటి శుక్రవారం విడుదల చేసింది. రాష్ట్రంలోని అన్ని లా కళాశాలల్లో 3 సంవత ్సరాలు, ఐదు సంవత ్సరాల ఎల్ఎల్‌బి కోర్సులు, రెండు సంవత ్సరాల ఎల్ఎల్ఎం పిజి కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించేందుకు సన్నాహాలు చేశారు. అభ్యర్థులు ఈనెల 26వ తేది నుంచి ఏప్రిల్ 25వ తేది వరకు అన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జరిమానతో మే 29 వరకు అప్లయి చేసుకోవచ్చన్నారు. జూన్ 3వ తేది నుంచి అన్‌లైన్‌లో హాల్‌టిక్కెట్‌లు డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పిస్తారని పేర్కొన్నారు. జూన్ 9న కంప్యూటర్‌బెసేడ్ అన్‌లైన్ పరీక్ష నిర్వహిస్తారని ఉత్తీర్ణులైన అభ్యర్థులు న్యాయ కళాశాలల్లో చేరేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

## స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తాం

**– రిటర్నింగ్ అధికారి మురళి**



**మంత్రాలయం, మార్చి 22, ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గంలో రాబోయే సార్వత్రిక ఎన్నికలను స్వేఛ్చాయుత వాతావరణంలో నిర్వహిస్తామని రిటర్నింగ్ అధికారి మురళి అన్నారు. శుక్రవారం స్థానిక తహశిల్దార్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వేఛ్చాయుత వాతావరణ ంలో ఎన్నికలు నిర్వహించాలంటే అందరి సహకారం అవసరమన్నారు. సెక్టోరల్ అధికారులు, పోలీస్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు తదితర సిబ్బంది తమ విధులు సక్రమంగా నిర్వహిస్తే తప్పకుండా ఈ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహిస్తామన్నారు. నియోజకవర్గంలోని కౌతాళం, కోసిగి, పెద్దకడబూరు, మంత్రాలయం తదితర మండలాల్లోని గ్రామాల్లో 236 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. మొత్తం ఓటర్లు 2.06,554 లక్షల ఓటర్లు కాగా ఇందులో 1,01,233 లక్షలు పురుషులు, 1,05,300 లక్షలు మహిళా ఓటర్లు ఉన్నారన్నారు. థర్డ్ జెండర్ 21 మంది ఉన్నారన్నారు. 240 మంది వికలాంగులు ఉన్నట్లు చెప్పారు. నియోజకవర్గాన్ని 24 సెక్టార్లుగా విభజించామన్నారు. ఇందులో సెక్టోరల్ అధికారులు విధులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సెక్టోరల్ అధికారులు పోలింగ్ బూత్‌లలో కనీస సౌకర్యాలు ఏర్పాటును పరిశీలిస్తారన్నారు. నియోజకవర్గంలో 30 రూట్‌లు ఉన్నాయన్నారు. రూట్ అధికారులు ఏ పోలింగ్ కేంద్రానికైనా రూట్‌లు సక్రమంగా లేకపోతే మాకు తెలియజేస్తారన్నారు. మంత్రాలయం మండలంలోని ఖగ్గల్లు, దిబ్బనదొడ్డి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఎన్నికలరోజు స్పెషల్ ఫోర్స్ ఉంటుందన్నారు. ప్రతి మండలానికి ఆయా మండలాల ఎంపిడిఓలు ఇంఛార్జ్‌లుగా ఉంటారన్నారు. వీరితో పాటు స్టాటిక్స్ అధికారులు సైతం విధులు నిర్వహిస్తారన్నారు. వీరు చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తూ బార్డర్‌లో మద్యం, అధిక మొత్తంలో నగదు ఉంటే స్వాధీనం చేసుకుంటారన్నారు. ఎవరైనా ఎన్నికల ప్రచారం చేయాలంటే 48 గం.ల ముందు ప్రభుత్వ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ప్రస్తుతం మంత్రాయలంలోని పరిమళ పాఠశాలలో స్ట్రాంగ్‌రూంను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల అనంతరం కర్నూలులోని రాయలసీమ యూనివరి ్సటీలో కౌంటింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. కావున ప్రతిఒక్కరి సహాయ, సహకారాలతో ఎన్నికలను విజయవంతంగా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్ శ్రీధర్‌మూర్తి, డిటి రాఘవేంద్ర, ఆర్ఐ ఆనందు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలు బలంగా ప్రజల్లోకి



**కర్నూలు న్యూసిటి, మార్చి 22, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు బలంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నట్లు పాణ్యం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. కల్లూరు అర్బన్ 19వ వార్డు మారుతినగర్ శివాలయం నందు కాలనీల్లో బాబు సూపర్ సిక్స్ డోర్ టు డోర్ శంఖారావం కార్యక్రమంలో భాగంగా కాలనీలో సమస్యలు తెలుసుకుంటూ సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను అడిగి తెలుసుకుంటు గౌరు చరితారెడ్డి ముందుకు సాగారు. ఈకార్యక్రమంలో కల్లూరు అర్బన్ కన్వీనర్ మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పెరుగు పురుషోత్తమ్‌రెడ్డి, వార్డు ఇంచార్జి తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, బ్రహ్మణ పల్లె నాగిరెడ్డి, వార్డు అర్బన్ నాయకులు వంగాల జనార్ధన్‌రెడ్డి, సాయి, మాజీ ప్రభుత్వ న్యాయవాది నాగమని, విజయ్ యదవ్, రమేష్‌యాదవ్, మౌలాలి, సమయేలు, టీచర్ జగదీష్, జనసేన పార్టీ మంజునాథ్, యువకులు ప్రణీత్‌రెడ్డి, టిడిపి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు క్యాడర్‌ను సిద్ధం చేస్తున్న వైసిపి నేతలు



**పెద్దకడుబూరు, మార్చి 22,ప్రభాతవార్త :** అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండడంతో గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేస్తూ సొంత పార్టీలో విభేదాలతో విడిపోయి గ్రూపులుగా పనిచేస్తున్న క్యాడర్‌ను కలిపి ఎన్నికలకు సిద్ధం చేస్తున్నారు. శుక్రవారం మండల పరిధిలోని చిన్నకడుబూరు గ్రామంలో మండల వైసిపి నేతలు పురుషోత్తంరెడ్డి,రమేష్‌రెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి,గజేంద్రరెడ్డి,రవిచంద్రారెడ్డిలు పర్యటించి ఆంజనేయస్వామిని దర్శించుకున్న అనంతరం గ్రామంలో వైసిపి పార్టీలో గత కొన్ని సంవత్సరాలుగా జాము మూకయ్య,మాధవరెడ్డిలు రెండు వర్గాలుగా విడిపోయి ఎవరికి వారే పార్టీ కార్యక్రమాలు చేస్తుండడంతో వైసిపి నేతలు వారి ఇళ్లకు వెళ్లి ఇరువురితో విడివిడిగా మాట్లాడి అందరిని ఒకచోట కలిపారు. చిన్నచిన్న విభేదాలు పక్కనబెట్టి అందరు కలిసిమెలసి ఐక్యంగా ఎన్నికలకు సిద్ధం కావాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిని నాల్గవసారి భారీ మెజార్టీతో గెలిపించేందుకు సమిష్టిగా సైనికుల్లా పనిచేయాలని మండల నేతలు కోరారు. పార్టీ పరంగా ఏ సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని ఇరువర్గాలను కోరారు. ఇప్పటివరకు పని చేసింది ఒక లెక్క అయితే వచ్చే 50రోజులు పని చేయడం మరో లెక్క అని అన్నారు. అందరు సమిష్టిగా పనిచేసి గత ఎన్నికల్లో పెద్దకడుబూరు మండలానికి వచ్చిన 10వేల మెజార్టీని తిరిగి రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు జాము అంజినయ్య,నారాయణ, నాగరాజు,వీరేష్,సీతారామిరెడ్డి,లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఏకు కృతజ్ఞతలు తెలిపిన వగరూరు గ్రామస్తులు



**వగరూరు(మంత్రాలయం),మార్చి 22,ప్రభాతవార్త:** మండల పరిధిలోని వగరూరు గ్రామానికి చెందిన ప్రజలు,గ్రామస్తులు ఎంఎల్ఏ బాలనాగిరెడ్డికి శుక్రవారం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.మార్చి 16వ తారీఖున మండలంలోని వి.తిమ్మాపురం,వగరూరు,పెద్దకడబూరు మండలంలోని జాలవాడి,గంగులపాడు, దొడ్డిమేకల,కంబళదిన్నె గ్రామాల రైతులు,ప్రజలు తాగునీటి కొరత తీవ్రంగా ఉన్నందున తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఎంఎల్ఏ దృష్టికి తెలియజేశారు.ఇందుకు ఎంఎల్ఏ ఎల్ఎల్‌సి అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడి ఎల్ఎల్‌సి కాలువనుండి వగరూరు చెరువులోకి నీటిని వదిలారు.తద్వారా ఆయా గ్రామాల ప్రజలకు తాగునీటి సమస్యను పరిష్కరించారు.ఇందుకుగాను వగరూరు సర్పంచ్ లింగారెడ్డి అధ్వర్యంలో ఎంఎల్ఏకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కర్నూలు తెదేపా ఎంపిగా పంచలింగాల నాగరాజు



**ఆలూరు,మార్చి 22,ప్రభాతవార్త :** కర్నూలు తెదేపా ఎంపిగా పంచలింగాల నాగరాజుకు తెదేపా అధినేత చంద్రబాబు టికెట్టు ఖరారు చేయడంతో శుక్రవారం ఆలూరు పట్టణంలో తెదేపా కురువ సంఘం నాయకులు సంబరాలు జరుపుకున్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్,వాల్మీకి మహర్షి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆలూరు మాజీమార్కెట్‌యార్డు చైర్మన్లు కురువ జయరాం,రాంనాథ్ యాదవ్,ఆలూరు రైతుసంఘం తాలుక నాయకులు దేవేంద్రలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలోనే బడుగు,బలహీన వర్గాలలకు పెద్దపీఠ వేశారన్నారు. కర్నూలు జిల్లాలో కురువ సామాజిక వర్గాన్ని తెదేపా అధినేత చంద్రబాబు గుర్తించి పంచలింగాల నాగరాజును తెదేపా కర్నూలు పార్లమెంట్‌గా ప్రకటించడం సంతోషకరమన్నారు. త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో అన్ని స్థానాల్లో తెదేపా విజయఢంక మోగించి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం తథ్యమని వారు పేర్కొనా న్నరు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు నారాయణ,నరసప్ప,సురేంద్ర,డాక్టర్ రెడ్డప్ప,వెంకన్న,ముద్దురంగ,రామాంజనేయులు,కురువ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రో ఫ్యాషన్స్ రెడీమెంట్ వస్త్రదుకాణం ప్రారంభం



**పత్తికొండ,మార్చి 22,ప్రభాతవార్త :** పట్టణంలో శుక్రవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ నందు గ్రామ పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్‌లో నూతనంగా బ్రో ఫ్యాషన్స్ రెడీమెడ్ వస్త్ర (బట్టల) దుకాణాన్ని జిల్లా మాజీ కెడిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ రామచంద్రరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. దుకాణ యజమాని,కాంట్రాక్టర్ పాలభాషా కుమారులు హుస్సేన్ మదర్సా షాపు ప్రారంభోత్సవానికి విచ్చేసిన రామచంద్రారెడ్డికి బాణసంచా పేల్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయనకు శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు ఆర్థికంగా ఇతరులకు ఉపయోగపడే ఇలాంటి షాపులను పెట్టుకుని వారి జీవితాలను తీర్చిదిద్దుకుంటున్నారని ఇది శుభపరిణామమన్నారు. పట్టణంలో మన్నిక గల బట్టల షాపు అని పేరు ఉన్నందున కస్టమర్లపై కూడా దృష్టి పెట్టి సరమైన ధరలకు మన్నిక గల దుస్తులు ఉండేలా చూసుకోవాలన్నారు. తదనంతరం దుస్తులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అతిథులకు స్వీట్లు పంపిణీ చేశారు. హుస్సేన్ మదర్సా మాట్లాడుతూ మా షాపు నందు జీన్స్,కాటన్,ఖద్దర్, రెడిమేడ్ టీ షర్టులు ఎంతో మన్నిక గల దుస్తులు అతి తక్కువ ధరకే దొరుకుతాయని ఒకసారి మా షాపు నందు బట్టలు తీసుకున్న కస్టమర్లు మరొకసారి మా షాపుకు వస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలభాష బంధుమిత్రులు,వైసిపి నాయకులు శ్రీకాంత్‌రెడ్డి,సోమశేఖర్,కొమ్ము నెట్టెకల్,వైసిపి మండల కన్వీనర్ కారం నాగరాజు,వార్డు మెంబర్లు కాళహస్తి సుంకన్న,టైలర్ రంగన్న,గుండు మహమ్మద్,ఎం లింగన్న,బండి మస్తాన్,కురువ లింగన్న తదితరులున్నారు.

## ముద్దాయికి జైలుశిక్ష



**పత్తికొండ,మార్చి 22,ప్రభాతవార్త :** ముద్దాయి హరిజన లక్ష్మికి ఆదోని సబ్ కోర్టు జడ్జి ఐదేళ్ల జైలు శిక్ష మరియు రూ.8వేలు జరిమానా విధించి కడప సెంట్రల్ జైలుకు పంపించారు. 8-10-2012న మధ్యాహ్నం 2గంటల సమయంలో అప్పుడు పత్తికొండ టౌన్‌లో సాయిబాబా దేవాలయంలో ముద్దాయి హరిజన లక్ష్మీదేవి సాయిబాబా గుడి వీధిలో ఉన్న జయలక్ష్మికి దేవుడి ప్రసాదంలో మత్తు మందు కలిపి దేవుడి ప్రసాదమని తినమని చెప్పగా జయలక్ష్మి సదరు మత్తుమందు కలిపిన ప్రసాదం తిని మత్తులో ఉండగా జయలక్ష్మి యొక్క చెవి కమ్మలు,ముక్కు పుడకలు దొంగలించుటకు ప్రయత్నిస్తుండగా జయలక్ష్మి గట్టిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల ఉన్న భక్తులు,ప్రజలు పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. దీనిపై పత్తికొండ పోలీస్ వారు కేసు నమోదు చేసి ఆదోని సబ్‌కోర్టు నందు ట్రైల్ నడిపించారు. శుక్రవారం ముద్దాయి హరిజన లక్ష్మికి ఆదోని సబ్ కోర్టు ఐదేళ్ళ జైలు శిక్ష,జరిమానా విధించి కడప సెంట్రల్ జైలుకు పంపడం జరిగింది.

## ఘనంగా మూగితాత ఉరుసు



**దేవనకొండ,మార్చి 22,ప్రభాతవార్త :** మండల కేంద్రంలో కొలువుదీరిన మూగితాత ఉరుసు శుక్రవారం ఘనంగా జరిగింది. ఉరుసు సందర్భంగా భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని దర్గాను సందర్శించి మొక్కులు తీర్చుకున్నారు. నేడు జియారత్ కార్యక్రమంతో ఉరుసు ఉత్సవాలు ముగుస్తున్నట్లు నిర్వాహకులు,గ్రామపెద్దలు తెలిపారు. ఈ ఉరుసు ఉత్సవాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ సిఐ కె శ్రీనివాసులు బందోబస్తు నిర్వహించారు.

## వడదెబ్బ తగలకుండ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

:- సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మ

**ఆదోని రూరల్,మార్చి 22,ప్రభాతవార్త :** వడదెబ్బ తగలకుండ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సబ్ కలెక్టర్ శివ నారాయణశర్మ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలంలో వేడివల్ల చాలా మందిలో మైకం,భయం,వికారం వంటి లక్షణాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో బయటకి వెళ్లకుండ పగటిపూట 12గంటల నుంచి 3గంటల వరకు ఇల్లు లేదా కార్యాలయంలో ఉంటే మంచిదన్నారు. తల,చెవులు కప్పుకున్న తర్వాత మాత్రమే ఇంటి నుండి బయటకు వెళ్లాలన్నారు. గొడుగు, వాటర్‌బాటిల్,నిమ్మరసం తీసుకోవడం ద్వారా శరీరాన్ని రక్షించుకోవచ్చన్నారు. ప్రజలు ఈ లక్షణాలు పాటించి ఎండదెబ్బ నుంచి ఉపశమనం పొందవచ్చన్నారు.

## ఘనంగా శ్రీ జగద్గురు రేణుకాచార్య జయంతి వేడుకలు



**హొళగుంద,మార్చి 22,ప్రభాతవార్త :** శ్రీ జగద్గురు రేణుకాచార్య జయంతి వేడుకలు మండల కేంద్రమైన హొళగుందలో ఉరవకొండ మఠంలో వీరశైవలింగాయితులు,భాందవులు ఘనంగా నిర్వహించారు. ముందుగా రేణుకాచార్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలియుగంలో వీరశైవత్వాన్ని భోదించడానికి వచ్చిన ఐదుగురు ఆచార్యులలో ఆయన ఒకరు అన్నారు. సోమేశ్వరలింగం నుండి జన్మించడానికి చెబుతారన్నారు. వీరశైవం భోదించడానికి భారతదేశం అంతటా పర్యటించారన్నారు. ఆయన చివరకు భారతదేశంలోని కర్ణాటక రాష్ట్రంలో చిక్కమంగళూరు జిల్లా నరసారావుపేట తాలుక బలే వన్నూరు అనే గ్రామంలో రాంపూరి మఠాన్ని స్థాపించారన్నారు. అలాగే పంచచార్యులు వీరశైవ మతం యొక్క స్థాపన చార్యులుగా పరిగణించబడ్డారన్నారు. దేశంలోని ఐదు ప్రదేశాల్లో ఆయన ఆశ్రమాలు స్థాపించారని అలాగే వీరశైవత్వాన్ని వ్యాపించ చేశారన్నారు. అవి శివుని ఐదు ముఖాలతో ముడిపడి ఉన్నాయని చెప్పారు. వీరశైవ ఆచార్యులుగా ఉన్న ఐదు గోత్రాలను ఈయనే ప్రారంభించారని పెద్దలు చెప్పేవారని తెలిపారు.

## ప్రతిఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పాటించాలి



**దేవనకొండ,మార్చి 22,ప్రభాతవార్త :** ప్రతిఒక్కరు కూడా తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యాధికారి కళ్యాణ్,మలేరియా సబ్ యూనిట్ అధికారి సాయిబాబాలు తెలిపారు. శుక్రవారం దేవనకొండలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం దేవనకొండ సచివాలయం-2లో పోస్టాఫీసు వీధి,మాలవీధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలు కాలనీల్లో పారిశుద్ధ్యం లోపించిందని వెంటనే పంచాయతీ సిబ్బంది స్పందించి కాలువలను శుభ్రపరచాలని అన్నారు. కాలువలు శుభ్రపరచకపోతే వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని కావున ప్రతిఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రంగస్వామి,శ్రీధర్,ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పి,ఆశలు పాల్గొన్నారు.

## పత్తిపాటి నాగరాజును కర్నూలు పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించడం హర్షం



**హొళగుంద,మార్చి 22,ప్రభాతవార్త :** పత్తిపాటి నాగరాజును తెలుగుదేశం పార్టీ కర్నూలు పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించడం హర్షించదగ్గ విషయమని మాదాసి-మాదారి కురువ సంఘం ఆలూరు తాలుక ప్రధాన కార్యదర్శి పెద్దహ్యాట మల్లయ్య అన్నారు. తెదేపా కర్నూలు పార్లమెంట్ అభ్యర్థిగా మాదాసి-మాదారి కురువ సామాజిక వర్గాన్ని గుర్తిస్తూ పత్తిపాటి నాగరాజును ప్రకటించడంతో తెదేపా అధినేత చంద్రబాబు,తెదేపా పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు. కర్నూలు మండలం పంచలింగాల గ్రామానికి చెందిన పత్తిపాటి నాగరాజు కురువ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి జిల్లాలోని కురువలందరు నాగరాజుకు అండగా నిలుస్తారన్నారు.

## టీడీపీతోనే బీసీల అభివృద్ధి సాధ్యం



**గోనెగండ్ల మార్చి 22 ప్రభాతవార్త :** టీడీపీతోనే బీసీలు రాజకీయంగా,సామాజికంగా,ఆర్థికంగా ఉన్నత స్థానాలకు ఎదుగుతున్నారని ఇది కేవలం టీడీపీతోనే సాధ్యం అని జిల్లా తెలుగుయువత మాజీ ఉపాధ్యక్షుడు,రాష్ట్ర యువజన కురువ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ అన్నారు.కర్నూలు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థిగా కురువ సామాజిక వర్గంకు చెందిన పంచలింగాల నాగరాజును టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.అభ్యర్థి నాగరాజుకు మిఠాయిలు తినిపించి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఎడు నియోజకవర్గలలో కురువ కులస్థలు దాదాపు 5 లక్షల మంది ఉన్నారని, వారు టీడీపీ అభ్యర్థికి తమ మద్దత్తు ప్రకటించాలని కోరారు.పార్లమెంట్ పరిధిలోని 7నియోజకవర్గాలలో టీడీపీ,జనసేన,బీజేపీ అభ్యర్థులకు గెలిపించాలని కోరారు.టీడీపీతోనే బీసీలందరికి న్యాయం జరుగుతుందని టీడీపీ బీసీల పార్టీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో దగరల మాబు,కౌలుట్లయ్యనాయుడు,గాజులదిన్నె శ్రీనివాసులనాయుడు, చెన్నల రాయుడు,టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## నోటి శుభ్రత - ఆరోగ్య భద్రత

**ఆవుకు, మార్చి 22, ప్రభాతవార్త:** ఆవుకు మండలంలోని మదర్‌మోడల్ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో శుక్రవారం విద్యార్థులకు నోటీ భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర భ్ంగా సిహెచ్‌సి సెంటర్ సూపర్‌వైజర్ డాక్టర్ అభినయ్ మాట్లాడుతూ నోటీ శుభ్రతే ఆరోగ్యభద్రత అని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులు నోటీని శుభ్రంగా ఉంచుకోవడానికి ప్రతిరోజు రెండుసార్లు బ్రష్ చేయాలని ఆయన తెలిపారు. నోరు పరిశుభ్రంగా లేకపోతే అనేక సమస్యలు తలెత్తుతాయని చిగుళ్ళ వ్యాధికి, హార్ట్‌టాక్, డయాబెటిస్, లాంటి వ్యాధులు వా ్యపిస్తాయని ఆయన తెలిపారు. చిన్నపిల్లల్లో పాల దంతాలుంటాయి కాబట్టి టూత్ పేస్టును ఉపయోగించి బ్రష్ చేయాలని ఆయన తెలిపారు. డెంటల్ డా.అనిల్‌కుమార్, మదర్‌మోడల్‌స్కూల్ కరసాస్పాండెంట్ ఎం శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు మురళీమోహన్, ఉపాధ్యాయులు శేఖర్‌రెడ్డి, మద్దిలేటి, విజయ్, కొండన్న, మనోహర్, బాలన్న, బాలదస్తగిరి, విజయ్‌కాంత్, మరియు విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు



## కోసిగి అభివృద్ధిపై చర్చకు సిద్ధమా



**కోసిగి,మార్చి 22,ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గంలోని వాల్మీకులకు రాంపురంరెడ్డి సోదరులు వెన్నుదన్నుగా నిలిచారని ఆర్లబండ సహకారసంఘం అధ్యక్షులు నరసింహులు,ఎంపిపి ఈరన్నలు పేర్కొన్నారు.శుక్రవారం మండల కేంద్రమైన కోసిగిలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం కోసిగిలో టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి రాంపురంరెడ్డి సోదరుల గురించి మండల ఇంఛార్జ్ మురళిరెడ్డి గురించి అనాలోచిత మాటలతో వాల్మీకి సోదరులను రెచ్చగొట్టడం తగదన్నారు.మీ కుటుంబానికి రాంపురంరెడ్డి సోదరుల కృషితో జిల్లాస్థాయి పదవి అనుభవించిన సంగతి మరచిపోతే ఎలాఅంటూ ప్రశ్నించారు.మేము ఏనాడూ రాంపురంరెడ్డి సోదరులవద్ద చేతులు కట్టుకొని నిలబడలేదన్నారు.పదవిలో ఉన్న మమ్ములను కాదని మురళిరెడ్డి ఏనాడూ సొంత నిర్ణయాలు తీసుకోలేదన్నారు.ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి,యువనేత ప్రదీప్‌రెడ్డి,ధరణిరెడ్డిల సహకారంతో కోసిగి మండలంలోని గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు.ఎంఎల్ఏ హయంలో కోసిగి అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు.బిసిలకు టికెట్ వచ్చిందని వాల్మీకుల మధ్య గొడవలు పెట్టడం తగదన్నారు.మూడుసార్లు ఎంఎల్ఏగా గెలిచిన బాలనాగిరెడ్డి నాలుగోసారి కూడా మేమంతా ఐక్యంగా ఉండి బాలనాగిరెడ్డిని ఎంఎల్ఏగా గెలిపిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఎన్.భీమక్క,నాగరాజు,కాల్వ కొరవంజమ్మ,లక్ష్మయ్య,వీరారెడ్డి,చిర్తనకల్లు ఈరన్న,లక్ష్మణ్ణ,సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తిక్కారెడ్డికే మంత్రాలయం టికెట్ ఇవ్వాలి..!

:- నేటికీ ఎమ్మెల్యే అభ్యర్థి తిక్కారెడ్డిని కలువకపోవడం భాదాకరం..



**పెద్దకడుబూరు,మార్చి 22,ప్రభాతవార్త :** పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు పదేళ్లుగా పార్టీ కోసం పనిచేసిన తిక్కారెడ్డికే మంత్రాలయం ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని మంత్రాలయం నియోజకవర్గ ఆర్‌టిఎస్ కన్వీనర్ దశరథరాముడు,నరసింహుడులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చిన్నకడుబూరు,నౌలకల్,ముచ్చుగిరి గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు తిక్కారెడ్డి ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి అధిష్టానం మరోసారి పునరాలోచించి తిక్కారెడ్డికే ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా రాఘవేంద్రరెడ్డిని ప్రకటించినా నేటికీ ఎమ్మెల్యే అభ్యర్థి టిడిపి ఇంచార్ జ తిక్కారెడ్డిని కలువకపోవడం భాదాకరమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే ఆలూరు నియోజకవర్గ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తా..!



**ఆలూరు,మార్చి 22,ప్రభాతవార్త :** త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే నియోజకవర్గ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని యువ నాయకులు ఎల్లార్తి అర్జున్ వాల్మీకి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఆలూరు నియోజకవర్గం నుండి నేనుసైతం సంసిద్ధం అంటూ ఆలూరు నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నట్లు తెలిపారు. ప్రస్తుత రాజకీయంలో యువతకు రాజకీయ అవకాశం ఇవ్వడం లేదని గమనించిన ఎల్లార్తి అర్జున్ యువకులు రాజకీయంగా ఎదగాలనే దృఢ సంకల్పంతో యువతను ఆదర్శంగా తీసుకుని యువతలందరు నాయకులు మద్యంకు,డబ్బులకు బానిసలు కాకూడదని నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని చదువుకున్న యువత రాజకీయ నాయకులను ప్రశ్నించే గొంతు కావాలన్నారు. నియోజకవర్గంలోని 6మండలాల్లో యువత రానున్న రోజుల్లో భవిష్యత్తు కోసం పిడికిలి బిగించి రాజకీయ అరంగ్రేటం కావాలని ఆలూరు నియోజకవర్గ ప్రజలు తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని కోరారు. త్వరలోనే పార్టీ ప్రకటన చేస్తానని పేర్కొన్నారు.

## ఎన్నికల నిబంధనలు ఉల్లంఘన -వాలంటీర్ విధుల నుండి తొలగింపు

:- ఎన్నికల అధికారి/సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మ

**ఆదోని రూరల్,మార్చి 22,ప్రభాతవార్త :** ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వాలంటీర్‌ను విధుల నుండి తొలగించామని ఎన్నికల అధికారి/సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలో 6వ వార్డు సచివాలయంలో పనిచేస్తున్న కె రవికుమార్ తన క్లస్టర్ 11 సంబంధించిన వాట్సప్ గ్రూపులో తన ఫోన్ నంబర్ ద్వారా శుక్రవారం ఉదయం 9.40గంటలకు అదే క్లస్టర్ సంబంధించిన వాట్సప్ గ్రూపులో వైసిపి పార్టీకి అనుకూలంగా ఎన్‌డిఏ పార్టీకి వ్యతిరేకంగా సదరు వాలంటీర్ వీడియా పోస్టు చేసి ప్రభావితం చేస్తున్నాడని ఫిర్యాదు అందడంతో వెంటనే విచారణ చేపట్టగా సదరు వాలంటీర్ పోస్టు చేయడం నిజమే అవడం నిర్ధారణ కావడంతో వాలంటీర్‌ను తక్షణమే విధుల నుండి తొలగించామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, వివిధ శాఖలు,ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి ఎన్నికల నిబంధనలు తప్పక పాటించాలన్నారు.

## గ్రామాలలో హెల్త్ సెంటర్‌ల సమస్యలు తీర్చేందుకు సర్వేలు



**గోనెగండ్ల మార్చి 22 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆసుపత్రుల సమస్యలను తెలుసుకొని ఆ సమస్యలను తీర్చేందుకు ఆరోగ్యశాఖ ఎన్‌క్యూఎఎస్ టీమ్‌ను తయారు చేసిందని ఆ కమిటీ సభ్యులు డాక్టర్.గాయిత్రి కైత్,డాక్టర్ సంతన్ సేన్ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని అగ్రహారం గ్రామంలోని హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేశారు.రికార్డులను పరిశీలించారు.గదులను పరిశీలించి,వాటి పరిస్థితులను తెలుసుకున్నారు .మండలంలోని రోగులకు వైద్యసేవలు ఎలా అందుతున్నాయి అని అడిగి తెలుసుకున్నారు.అనంతరం గ్రామాలలో నెలకొన్న వైద్యసేవలపై నివేధిక తయారు చేశారు.ఎన్‌క్యూఎఎస్ టీమ్ డిల్లి వైద్యబృందం ఆధ్వర్యంలో పర్యటిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ సభ్యులలో ఒకరు తమిళనాడు,మరొకరు తెలంగాణ రాష్ట్రాల నుంచి వచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు రంగా రవళి,రుక్సానా, ఎంపీహెచ్‌వో హనుమంతు,పరమేష్,శాంతమ్మ,ఏఎన్ఎమ్స్ ,ఆశావర్కర్లు,సిబ్బంది,గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలు



**బనగానపల్లె,మార్చి22,ప్రభాతవార్త:** నవశక సృష్టికర్త నవీన కాలయుగ పురుషుడు ప్రథమాంధ్ర పాలకుడు శాలివాహన చక్రవర్తి జయంతిని బనగానపల్లె నియోజకవర్గ శాలివాహన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ కుమ్మర శాలివాహన సంఘం అధ్యక్షులు,బనగానపల్లె 6వ వార్డుమెంబర్ కుమ్మరి సురేష్ మాట్లాడుతూ శాలివాహన చక్రవర్తిని కొనియాడుతూ నాడు విక్రమాధిత్యుడిని యుద్ధంలో ఓడించి రాజ్యాన్ని తన వశం చేసుకుని రాజ్యస్థాపన చేసి తన పేరిట శకాన్ని నెలకొల్పినాడన్నారు.అందుకే నేటికి కూడా శాలివాహన శకంగా చరిత్రలో పిలవబడుతుంద న్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు సురేష్ బాబు,బాబయ్య,శివరామ మద్దిలేటి,నాగరాజు,సుబ్బయ్య, రవి,శివరామకృష్ణ,సుధాకర్, రామసుబ్బయ్య, నాగేంద్ర,నాగమయ్య, సుబ్బసాయి,సుమంత్,సువర ్చల తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్, టీడీపీ పార్టీల సోషల్ మీడియా అడ్మిన్‌లకు కౌన్సిలింగ్



**బనగానపల్లె, మార్చి22,ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీరారెడ్డి ఆదేశాల మేరకు డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి సూచనలతో బనగానపల్లె నియోజకవర్గానికి చెందిన వెస్సార్‌సీపీ,టీడీపీ పార్టీల సోషల్ మీడియా అడ్మిన్‌లకు శుక్రవారం బనగానపల్లె పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా బనగానపల్లె సీఐ గంటా సుబ్బారావు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎలక్షన్ కమిషన్ గైడ్‌లైన్స్ మేరకు ఎవరైనా కుల,మత,రాజకీయ పార్టీ పరంగా ప్రజలను రెచ్చగొట్టి భయభ్రాంతులకు లేదా అల్లర్లు సృష్టించే మాటలుకాని,పోస్టులుకాని సోషల్ మీడియా వాట్సాప్,ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్,టి ్వటర్,యూట్యూబ్,టెలిగ్రామ్ తదితరల నందు పోస్టులు పెట్టరాదని ఒక వేళ అటువంటి ప్రచారం చేసినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని సీఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ,వైసీపీ సోషల్ మీడియా అడ్మిన్లు పాల్గొన్నారు.

## కర్నూలు తెదేపా ఎంపి అభ్యర్థి ఎంపికకై హర్షం

--వెల్దుర్తిలో బాణసంచా కాల్చిన మదాసి కురువ సంఘం



**వెల్దుర్తి,మార్చి22,ప్రభాతవార్త :** తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కర్నూలు పార్లమెంట్ తెదేపా ఎంపి అభ్యర్థిగా మదాసి కురువ సామాజిక వర్గానికి చెందిన పంచలింగాల బస్తిపాటి నాగరాజుకు ఎంపిక చేయడంపై వెలుర్తి మండల మదాసి కురువ సంఘం అధ్యక్షులు శివతో సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శుక్రవారం వారు స్థానిక పాతబస్టాండ్‌లో బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు డిష్ శివ,సభ్యులు డాక్టర్.శ్రీనివాసులు,డ్రైవర్ రాముడు,గుడిసె క్రిష్ణ,గజ్జిజయన్న,గోపి,గురుస్వామి గుజిరి రామక్రిష్ణ, సుధాకర్,వాసు,యల్లరాముడు,పురుషోత్తం,హరి,సతీష్,రఘురాం,తెదేపా నాయకులు రాఘవేంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**--కర్నూలు పార్లమెంట్ తెదేపా ఎంపి అభ్యర్థిని కలిసిన వెల్దుర్తి మండల తెదేపా నాయకులు....**

కర్నూలు పార్లమెంట్ తెదేపా ఎంపి అభ్యర్థిగా మదాసి కురువ సామాజిక వర్గానికి చెందిన పంచలింగాల బస్తిపాటి నాగరాజుకు ఎంపిక చేయడంపై వెలుర్తి మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్‌తో పాటు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.అనంతరం బలరాంగౌడ్ ఆధ్వర్యంలో మండల తెదేపా నాయకులు కర్నూలుకు వెళ్లి ఎంపి అభ్యర్థి బస్తిపాటి నాగరాజును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గుంటుపల్లి ఈడుల వెంకటరాముడు,మంగంపల్లి శ్రీనివాసులు,అల్లుగుండు శివ,గుంటుపల్లి రాజశేఖర్,మల్లెపల్లి నాయుడు,రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్‌సిక్స్ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి- ఎన్ఎండి.ఫరూక్



**నంద్యాల, 22 మార్చి, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు నాయకత్వంలో తెదేపా విడుదల చేసిన మేనిఫెస్టోలో పొందుపర్చిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకోళ్లాలని మాజీ మంత్రి, తెదేపా నంద్యాల అసెంబ్లీ అభ్యర్థి ఎన్ఎండీ.ఫరూక్ నాయకులకు పిలుపునిచ్చారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్ఎండీ.ఫరూక్ నాయకులతో సమావేశమయ్యారు. సమావేశంలో ఫరూక్ మాట్లాడుతూ తెదేపా అధికారంలోకి వస్తే ప్రజలకు అందించే పథకాల గురించి వివరించాలన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రజలను ఏవిధంగా మోసం చేసిందో వివరించాలని, అలాగే నాయకులు, కార్యకర్తలు ఓటు ప్రాధాన్యతపై ప్రజలను చైతన్యపర్చాలని ఫరూక్ పిలుపునిచ్చారు.

## ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టం వినియోగాన్ని విస్తృత పర్చండి

-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా



**నంద్యాల, మార్చి 22, ప్రభాతవార్త ప్రతినిధి:** వచ్చేనెల 3వ తేదిన సీజర్ అంశంపై సి.ఎస్, డిజిపిలతో భారత ఎన్నికల సంఘం అధికారులు సమీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో ఎలక్షన్ సిజర్ మేనేజ్మెంట్ సిస్టం వినియోగాన్ని విస్తృతస్థాయిలో మెరుగుపరచాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులను అదేశించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో ఆయన విడియోకాన్ఫరెన్ ్స నిర్వహించారు. ఈసందర ్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధా న అధికారి ముఖేష్‌కుమార్‌మీనా మాట్లాడుతూ సిజర్ అంశంపై ఎన్‌ఫోర్‌మెంట్ ఏజెన్సీలను అప్రమత్తం చేయాలని జిల్లా పరిధుల్లోనే కాకుండా సరిహద్దు ప్రాంతాల్లో కూడ నిఘా పటిష్టపరచాలన్నారు. ప్రతి సరిహద్దు చెక్‌పోస్టు వద్ద కనీసం ఒక కెమెరాతో స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్‌ను ఉంచాలన్నారు. భారత ఎన్నికల సంఘం జారీచేసిన తాజా మార్గదర్శకాల ప్రకారం దాదాపు 33 నిత్యావసర సేవల శాఖల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియామావళి అమలులో ఉన్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు నిర్వహించే ఎటువంటి కార్యక్రమాలకైనా ముందుగా అనుమతి తప్పనిసరిగా పొందాల్సి ఉంటుందన్నారు. శాంతిభద్రతల విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి దుర్ఘటనలకు తావులేకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఓటర్ల జాబితా నుండి పేర్ల తొలగింపుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఫారం-7లను మరియు వివరాలను సరిదిద్దేందుకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న ఫారం-8లను చట్టబద్ధమైన విధానంలో ఈనెల 26లోపు పరిష్కరించాలని అదేశించారు. నూతన ఓటర్ల నమోదు విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని చివరి నిమిషంలో హడావిడిగా ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టవద్దని క్రమ పద్ధతిలో వ్యక్తిగతంగా దాఖలు చేసిన ఫార o-6లను క్షుణ్ణంగా పరిశీలించి తదుపరి మాత్రమే నూతన ఓటర్లగా నమోదు చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినప ్పటికి ప్రతిరోజు తొమ్మిది నివేదికలను భారత ఎన్నికల సంఘానికి పంపాల్సి ఉందని ఈనివేదికలు పంపే విషయంలో ఏమాత్రం ఆలక్ష్యం వహించకుండా సకాలంలో నివేదికలను అందజేయాలని అదేశించారు.

## ఈతకు వెళ్లి విద్యార్థి మృతి -పెళ్లి ఇంట విషాదం

**గోనెగండ్ల మార్చి 22 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఎల్లెల్సీ కాలువలోని నీటిలో ప్రమాదవశాత్తు మునిగి ఆరుణ్ కుమార్ (6) అనే బాలుడు మృతి చెందాడు.బాధిత కుటుంబసభ్యులు అందించిన సమాచారం మేరకు గోనెగండ్లలోని లక్ష్మిపేట కాలనీలో గొల్ల నాగరాజు అనే ఇంట్లోని వివాహానికి మల్కాపూరం గ్రామానికి చెందిన ఎల్లారెడ్డి,ఆయన భార్య జ్యోతి, వీరి ఇద్దరు కుమారులు పెళ్లికి హాజరయ్యారు.చిన్న కుమారుడు ఆరుణ్‌కుమార్ మల్కాపూరం నందు ఒకటవ తరగతి చదువుతున్నాడు. వివాహ కార్యక్రమం ముగిసింది.ఇక పెద్దలు అందరు పెళ్లి సందడిలో ఉండగా ఆరుణ్‌కుమార్ వారి అన్నా తోపాటు మరి కొంతమంది పిల్లలు కలసి కాలనీకి పక్కనే ఉన్న ఎల్లెల్సీ కాలువలో ఈత కొట్టెందుకు వెళ్లారు.పెద్ద పిల్లలు కాలువలో దూకి ఈత కొడుతుండగా చిన్న పిల్లవాడైన ఆరుణ్‌కుమార్ మాత్రం కాలువ మెట్ల దగ్గర నీటిలో ఈత కొడుతున్నాడు.నీటి ప్రవాహం పెరగడంతో ప్రమాదవశాత్తు ఆరుణ్‌కుమార్ నీటిలో మునిగి పోయాడు.కొద్దిసేపటికి దీన్ని గమనించిన తోటి పిల్లలు కేకలు వేశారు.అక్కడ స్థానికంగా ఉన్న వ్యక్తులు వచ్చి ఆరుణ్‌కుమార్‌ను బయటకు తీశారు.తల్లిదండ్రులు బంధువులు పిల్లవాడిని ఆసుపత్రికి తీసుకువెళ్లారు అప్పటికే ఆరుణ్‌కుమార్ మృతి చెందిన్నట్లు వైద్యులు తెలిపారు.దీంతో ఆరుణ్‌కుమార్ మృతు దేహంను స్వంత గ్రామం మాల్కపూరం కు తీసుకువెళ్లారు పెళ్లికి వచ్చి బందువుల పిల్లవాడు మృతి చెందడంతో పెళ్లి ఇంట విషాదం చాయాలు అలుముకున్నాయి .

# తేదేపాలోకి కొనసాగుతున్న వలసలు



**బనగానపల్లెరూరల్, మార్చి22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సార ్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ బనగానపల్లె నియోజకవర్గంలో తేదేపాలోకి వలసల పరంపర కొనసాగుతుంది.అదే విధంగా తేదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలకు ఆకర్షితులై అలాగే మన రాష్ట్రం అభివృద్ధి చెంది పూర్వవైభవం రావాలన్నా బనగానపల్లె నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్నా అది తేదేపాతోనే సాధ్యమవుతుందని నియోజకవర్గ పరిధిలోని పలువురు వైకాపాకు చెందిన నాయకులు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి సమక్షంలో తేదేపా తీర్థం పుచ్చుకుంటున్నారు. ఇందులో భాగంగానే తాజాగా బనగానపల్లె పట్టణంలోని స్థానిక తేదేపా కార్యాలయం నందు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి సమక్షంలో పాతపాడు పంచాయతీలోని పాతపాడు, జోలాపురం,మాదాసుపల్లె గ్రామాలకు చెందిన చిన్నస్వామి, నాగేంద్ర,సురేష్,వంగల సుబ్బారెడ్డి,రామసుబ్బయ్య, రామదాసు,వెంకటసుబ్బయ్య,రాజు,రాముడు,శ్రీకాంత్,రామచంద్రుడు ,ఉప్పరి తిమ్మప్ప,సంకటి సుబ్బయ్య,సంకటి సుధాకర్,షేక్ షేక్షావలి,శ్రీరాముల రాముడు,అశోక్,భూపాల్ తదితర 75 కుటుంబాలు శుక్రవారం వైకాపాను వీడి తేదేపాలో చేరడం జరిగింది.అనంతరం పార్టీలో చేరిన వారికి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి స్వయంగా తేదేపా కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అలాగే పార్టీలో చేరిన ప్రతిఒక్కరికి సముచిస్థానం కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ త్వరలో మన రాష్ట్రంలో నూతన తేదేపా,జనసేన,బీజేపీ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడబోతుందని,అందరం కలిసి సమిష్టిగా కృషి చేయాలని నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.అలాగే పార్టీలో చేరిన ప్రతిఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని ఆయన భరోసానిచ్చారు.తదనంతరం పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ ఈ వైకాపా ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో అభివృద్ధి కుంటుపడిందని కేవలం నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని నమ్మి వైకాపాను వీడి తేదేపాలో చేరడం జరిగిందన్నారు.అలాగే గత తేదేపా ప్రభుత్వ హయాంలో దద్దణాలకు లిఫ్ట్ ఇరిగేషన్ తెచ్చి పడమటి పల్లెల దాహార్తి తీర్చిన అపరభగీరథుడు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి అని వారు కొనియాడారు.ఇంతేకాకుండా తేదేపా ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలతో ఆంధ్రరాష్ట్రానికి నిజమైన సంక్షేమం వస్తుందని అలాగే తేదేపాతోనే పేదల జీవితాల్లో వెలుగులు నిండుతాయని వార న్నారు.అలాగే బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యేగా బీసీ జనార్ద న్‌రెడ్డిని గెలిపించుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో తేదేపా నాయకులు,కార్యకర్తలు,టీడీపీ శ్రేణులు,బీసీ అభిమానులు పాల్గొన్నారు.

## వైసీపీని వీడి టిడిపిలోకి 40 కుటుంబాలు చేరిక



**ఆళ్లగడ్డ, మార్చి 22, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ పట్టణంలో పడకండ్లలో బద్రి సుధాకర్‌రెడ్డి, ఉమ్మడి రామకృష్ణారెడ్డిల అధ్వర్యంలో మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ సమక్షంలో శుక్రవారం ఉమ్మడి రాఘవేంద్రారెడ్డి, హెచ్ఎం సాంబశివుడు, ప్రహ్లాదుడు మంగళి బాలకృష్ణలు వారి అనుచర వర్గం సుమారు 40 కుటంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరారు.ఈసందర్భంగా భూమా అఖీల ప్రియమాట్లాడుతూ తెలుగుదేశం పార్టీపై భూమా కుటుంబంపై నమ్మకంతో ప్రజలు పార్టీలోకి వస్తున్నారని వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా వారికి అండగా ఉంటూ ముందుకు సాగుతామన్నారు. రాష్ట్రం బాగుపడాలన్నా, ఆళ్లగడ్డ అభివృద్ధి చెందాలన్న టిడిపిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి యువనాయకులు భార్గవ్‌రాం, శ్రీనివాసులురెడ్డి, బద్రి సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్సు - లారీ ఢీకొని 10 మందికి తీవ్రగాయాలు



**బండిఆత్మకూరు, మార్చి 22, ప్రభాతవార్త:** బండిఆత్మకూరు మండలంలోని ఎంపీడిఓ కార్యాలయ సమీపంలో రోడ్డుప్రమాదం సంభవించింది. నంద్యాల నుండి ఆత్మకూరు వెళ్తున్న ఆర్టీసి బస్సు, ఆత్మకూరు నుండి నంద్యాల వెళ్తున్న కోళ్ళఫారం లారీ ఎదురెదురుగా ఢీకొనడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఈఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు మహమ్మద్ ఖాజ, గోకవరం తెలుగు తిక్కస్వామి, లింగమ్మ, అడ్డాకుల పవన్‌కుమార్, నజీర్, ప్రవీన్‌కుమార్, మల్లిఖార్జున, కంభగిరిలు గాయపడ్డారు. బస్సు కండక్టరు, డ్రైవర్, లారీ డ్రైవర్, క్లీనర్‌లకు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే గాయపడినవారిని అంబులెన్స్‌లో నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ మల్లిఖార్జున తమ సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.

## మోసపూరిత వాగ్ధానాలతో యువతను మోసం చేసిన వైసీపీ ప్రభుత్వం - ఎన్ఎండీ.ఫిరోజ్



**నంద్యాల, 22 మార్చి, ప్రభాతవార్త:** మోసపూరిత వాగ్ధానాలతో యువతను వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని, రాష్ట్రంలో యువతకు ఎలాంటి ఉద్యోగ, ఉపాధి లేకుండా చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వంకే దక్కుతుందని నంద్యాల టీడీపీ జిల్లా కార్యదర్శి ఎన్ఎండీ.ఫిరోజ్ విమర్శించారు. నంద్యాల పట్టణం విశ్వనగర్‌లో శుక్రవారం యువత ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఎన్ఎండీ.ఫిరోజ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్తగా పరిశ్రమలను ఏర్పాటు చేయలేదని ఉన్న పరిశ్రమలను కూడా రాష్ట్రం నుండి తరిమికొట్టిందనా ్నరు. దీంతో యువత ఉపాధి, ఉద్యోగ అవకాశాల్లేకుండా పోయిందని, నవరత్నాలు పేరుతో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబును, ఎమ్మెల్యేగా ఫరూక్‌ను గెలిపిస్తే రాష్ట్రాభివృద్ధితో పాటు నంద్యాలలో పరిశ్రమలను ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. యువత చెడుమార్గంలో వెళ్లకుండా మంచి మార్గంలో నడిచి తల్లిదండ్రులకు, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఫిరోజ్ కోరారు. ఈకార్యక్రమంలో లాయర్ ఖాజాహుస్సేన్, మద్దయ్య, చాంద్, తిమ్మయ్య, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక మెజార్టీతో గెలిచి గిఫ్ట్‌గా అందిస్తాం

- కర్నూలు ఎంపీ టికెట్‌ను కేటాయించడం పట్ల హర్షం



**కౌతాళంరూరల్, మార్చి22, ప్రభాతవార్త:** కర్నూలు పార్లమెంట్ స్థానాన్ని కురువలకు టీడీపీ పార్టీ అధిష్టానం కేటాయించడం పట్ల కురువ కులస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం కురువ సంఘం జిల్లా కార్యదర్శి, కౌతాళం అధ్యక్షుడు కురువ వీరేష్ విలేకరులతో మాట్లాడుతూ కర్నూలు ఎంపీ టికెట్‌ను టీడీపీ తరపున బస్తిపాటి నాగరాజు (పంచలింగాల నాగరాజు)కు కేటాయించడం సంతోషంగా ఉందన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు కురువలను గుర్తించి ఎంపీ టికెట్ కేటాయించడం హర్షించదగ్గ విషయమన్నారు. కురువలందరూ ఏకమై ఎంపీ అభ్యర్థిని గెలిపించుకుంటామని చెప్పారు. కురువలకు ఎంపీ టికెట్ కట్టబెట్టినందుకు జిల్లాలో ఉన్న కురువలందరూ ఏకతాటిపై నిలబడి పార్లమెంట్ అభ్యర్థి పంచలింగాల నాగరాజుని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కురువలందరూ టీడీపీ పార్టీకి, జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడికి రుణపడి ఉంటామన్నారు. కర్నూలు ఎంపీ స్థానాన్ని గెలిపించి చంద్రబాబునాయుడికి కానుకగా ఇస్తామన్నారు. ఈ సమావేశంలో కురువ సంఘం నాయకులు బాపురం లింగన్న, సన్నలింగన్న, రమేష్, శివశంకర్, భీరప్ప, హనుమేష్, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రుద్రవరం మెడికల్ అఫీసర్‌గా డా.ఎం జ్యోతి



**ఆళ్లగడ్డ, మార్చి 22, ప్రభాతవార్త:** రుద్రవరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నూతన మెడికల్ అఫీసర్‌గా డా.ఎం జ్యోతి శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈస్థానంలో ఉన్న డా.నవీన్‌కుమార్ కోవెలకుంట్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి బదిలీపై వెళ్లారు. ఈసందర్భంగా డా.జ్యోతి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యసేవలు అందిస్తామన్నారు. సిబ్బంది సహకారంతో అన్నిరకాల వ్యాధులకు మంచి వైద్యం అందించి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి రోగులు వచ్చే విధంగా చుసుకుంటామన్నారు. ముఖ్యంగా గర్భిణిస్రీ _లకు సేవలు అందించడానికి నేను మా సిబ్బంది అందుబాటులో ఉంటామని ప్రజలు ప్రభుత్వ వైద్యసేవలను వినియోగించుకోవాలని ఆమె తెలిపారు.

## ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ



**నంద్యాల క్రైం, మార్చి 22, ప్రభాతవార్త:** నంద్యాలలోని జామియా,మరియు కురేషి మసీదులో జరిగిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషలు పాల్గొనా ్నరు. ముస్లీంలు పవిత్రంగా అచరించే రంజాన్ మాసం సందర్భంగా పట్టణంలోని జామియా, కురేసీ మజీద్, ప్రధాన మసీదుల్లో ముస్లీం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా వీరు ప్రత్యే క ప్రార్థనలు అచరించి ఇఫ్తార్ విందులో ముస్లీం సోదరులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం వారికి స్వయంగా ఆహారపదార్థాలను వడ్డి ంచారు. ఈపవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేపట్టడం వల్ల అందరికి అల్లా దీవెనలు ఎల్లప్పుడు ఉండాలని కోరారు. రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆ అల్లాకు దువ్వా చేయాలని ముస్లీం సోదరులు కోరారు.

## ఘనంగా శ్రీరామతీర్థ క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు



**ఆళ్లగడ్డ, మార్చి 22, ప్రభాతవార్త:** జిల్లాలో ప్రసిద్దిగాంచిన పుణ్యక్షేత్రాలలో ఆళ్లగడ్డ మండల పరిధిలోని ఆర్ కృష్ణాపురం శ్రీరామతీర్థ మహాక్షేత్రం ఒకటి. శ్రీప్రతాపరుద్రమహారాజు దిగ్విజయయాత్రలో శ్రీఆహోబిలం క్షేత్రంతో పాటు రామతీర్థక్షేత్రంను సందర్శించి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని సేవించి గర్భాలయ గోపుర ప్రాకారంలు నిర్మించినట్లు ప్రతీక. కొండపై గల దేవాలయంలో శ్రీలక్ష్మీనరసింహస్వామి సోయంబు అయిన యోగానందస్వామిని తిలకించవచ్చును ఇంత పవిత్రమైన క్షేత్రమైనందున భగవత్ అవతారమైన శ్రీపరుషురాముడు భూమిని నిక్షిత్రమొనరించిన తరువాత తీర్థయాత్ర ఘమణుడై ఈక్షేత్రంలో శ్రీశివ ప్రతిష్టమొనరించాడు. అందుకే శివుడు పరశురామేశ్వరస్వామిగా వెలసి భక్తజనం అబిష్టం ఫలప్రధాతగా ప్రసిద్దివహించాడని చెప్పుకొనుచుందురు. శ్రీరామతీర్థ లక్ష్మీనృసింహస్వామి, పుట్టాలమ్మదేవత శ్రీపరశురామలింగేశ్వరస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఉదయం వేదపండితులు కలశస్థాపన చేసి ఆలయ పెద్దలు, గ్రామ పెద్దలు కార్యనిర్వాహణ అధికారిల అధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ ధ్వజారోహణ చేసి రాత్రి చక్రపెనుమాళ్ళ ఉత్సవం నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్దలతో ఉత్సవంలో పాల్గొన్నారు. చేరవచ్చిన భక్తులకు దేవాలయ కార్యనిర్వాహణ అధికారి మౌలిక వసతులు ఏర్పాటు చేశారు.

## ఎలుగుబంటి కలకలం

- ఎలుగుబంటి జాడకోసం ఆటవీ అధికారుల అన్వేషణ



**కొత్తపల్లి, మార్చి22, ప్రభాతవార్త :** మండలంలోని ఎదురుపాడు గ్రామపంచాయతీ పరిధిలోని మజారా గ్రామమైన జడ్డువారిపల్లి గ్రామ శివారుల్లో ఎలుగుబంటి కలకలం రెపింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గంగాధర్,మహేంద్ర,చిన్న మల్లేశ్వరయ్య,అనే వారు ఉదయాన్నే బహిర్భూమికి గ్రామ శివారులల్లో పంటపోలాలోకి వెళ్లారు.అదే సమయంలో నీటిమునక ప్రాంతం నుంచి ఓ ఎలుగుబంటి గ్రామం వైపు రావాడాన్ని గమనించారు.చూచిన వారు బిగ్గరగా కేకలు వేశారు.ప్రక్కనే ఉన్న కుక్కలు చూసి వేంటపడడంతో తిరిగి నీటిమునక పోలాలలోకి పరుగెత్తింది.దీంతో గ్రామస్తులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు.అందిన సమాచారం మేరకు ఎఫ్ ఎస్ ఓ నాగేశ్వరరావు,ఎఫ్‌బీఓ పాములేటిలు ఆత్మకూరు డాగ్ స్క్వాడ్ వారు సంఘటన స్థలానికి చేరుకొని రెండు టీములుగా అన్వేషిస్తున్నారు.ఈ రెండు టీములు నీటిమునక ప్రాంతమైన భవనాశి నదివెంట ఎలుగుబంటి అడుగుజాడల కోసం గాలిస్తున్నారు.గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రాత్రి సమయంలో మరో టీమ్ తో గాలింపు చర్యలు చేపడతామని ఎఫ్ ఎస్ ఓ నాగేశ్వరరావు తెలిపారు.

